ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్



8లో.. కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 7, జనవరి 2025 16 పేజీలు



# పోలీసు వాహనాన్ని పేల్చివేసిన మావోయిస్టులు..





## 9మంది జవాన్ల మృతి.. దద్దరల్లిన దండకారణ్యం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

దక్షిణ భారతంలోని మావోయిస్టు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఆ పార్టీని అంతమొందించేందుకు గత 18మాసాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కనుసన్నల్లో అపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలలో మావోయిస్టు దళాల ఏరివేత కార్యక్రమంలో డిఆర్జిఎఫ్, బిఎస్ఎఫ్, కోబ్రా, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు, గడిచిన సంవత్సరన్నర కాలంలో అనేక చోట్ల పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటికే 200మందికి పైగా మావోయిస్టులు మృతి చెందడంతో, దండకారణ్యంలో చెట్టుకొకరు, పుట్టకొకరు అయిన మావోయిస్టులు ప్రతికార జ్వాలతో రగిలిపోవడంతో, అదునుచూసి సోమవారం చత్తీస్ఘడ్ రాష్ట్రం బీజాపూర్, దంతెవాడ-నారయణపూర్ సరిహద్దు దండకారణ్య ప్రాంతంలో, పోలీస్ బలగాలు జాయింట్ అపరేషన్ చేపట్టి తిరుగు వాహనంలో ప్రయాణమై వెళ్తుండగా..

2లో..

## తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ విస్తరణకు కేంద్రం ప్రాధాన్యతనివ్వాలి



ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 16లో..

మంథని ప్రభాతవార్త : భౌగోళికంగా ఉత్తర, దక్షణ ప్రాంతాలను కలుపుతున్న తెలంగాణా రాష్ట్రం రైల్వే కనెక్టివిటీలో మాత్రం పదో స్థానంలో ఉందని, జిల్లాలు, గ్రామాలను కలుపుతూ నెట్ వర్క్ ను మరింత విస్తరించేందుకు కేంద్రం చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన రాజస్థాన్ రాష్ట్రంతో పోలిస్తే ఇక్కడి నెట్ వర్క్ అందులో సగం మాత్రమే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అభివృద్ధి తలసరి ఆదాయంలో తెలంగాణ వేగంగా దూసుకెళ్తుందాని కానీ రైల్వే నెట్ వర్క్ విషయంలో మాత్రం చాలా వెనుకబడి ఉందన్నారు..

## దేశంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే



16లో..

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దేశంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని, అంతేకాకుండాబీ ఆర్ ఎస్ పార్టీ పదేళ్ళల్లో భర్తీ చేయని ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పంజాబ్ రాష్ట్రంలో 33 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి గొప్పగా చెప్పుకుంటున్నారని ఏద్దేవా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు చేసెందుకు కాల పరిమితి ఐదు సంవత్సరాలున్నా కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరుపేద వర్గాలకు సంక్షేమ పథలకాలను ..

## రామగుండం ఎత్తిపోతల ప్రాజెక్ట్ ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలి



16లో..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి రామగుండం ఎత్తి పోతల పథకం ప్రారంభిచేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం ముర్మూర్ రగామంలోని రామగుండం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు.

# పోలీసు వాహనాన్ని పేల్చివేసిన మావోయిస్టులు..

మాటువేసి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా ఆటోమెటిక్ ఎల్ఈడితో మందుపాతరను పేల్చడంతో, బీజాపూర్ జిల్లా కొత్రూ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి, బేద్రాల దండకారణ్యంలో మందుపాతర తాటిచెట్టంత ఎత్తుకు ఎగిరి అందులో ప్రయాణిస్తున్న 15మంది జవాన్లలో 8మంది పోలీసులు, 1 వాహన డ్రైవర్ తునతునకలైపోగా, మిగిలిన జవాన్లు తీవ్ర గాయాలతో చావు బ్రతుకుల మధ్య దూరంగా విసిరివేయబడినట్లు బస్తర్ రేంజ్ పోలీస్ అధికారి పి సుందర్ రాజన్ ధృవీకరించారు. సంఘటన జరిగిన ప్రదేశానికి పోలీస్ ఉన్నతాధికారులు, పోలీస్ బలగాలు, పెద్ద ఎత్తున చేరుకుంటున్నాయి. పోలీసులు ప్రయాణిస్తున్న వాహానాన్ని, మావోయిస్టు పార్టీ సమాచార వ్యవస్థ గుట్టుచప్పుడు కాకుండా ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసుకుంటూ, అదును అనన్యం కావడంతోనే ఒక్కసారిగా మందు పాతర పేల్చడంతో, సంఘటన స్థలం అత్యంత భయానకంగా.. చల్లచెదురైన మాంసపు ముద్దలు, హృదయ విదారకంగా పరిసర ప్రాంతాలు మారిపోయాయి. రెండు రోజుల క్రితం చత్తీస్‌ఘడ్, ఒరిస్సా బాడర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృత్యువాత పడ్డ విషయం విధితమే. ఇటీవల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నత స్థాయి పోలీస్ అధికారులతో చత్తీస్‌ఘడ్‌లో జరిగిన సమావేశంలో 2026 మార్చికల్ల, మావోయిస్టు పార్టీని కూకటి వేళ్లతో పీకివేస్తామని ఆయన హెచ్చరికలు చేసిన నెల రోజులలోపే ఈ సంఘటన జరగడం పోలీస్ భద్రత బలగాలకు, దండకారణ్యంలో తలదాచుకుంటున్న మావోయిస్టు దళాలకు మధ్యన జరుగుతున్న యుద్ధపోరు మందు పాతర పేల్చడంతో, ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతుంది. చాల కాలంగా ప్రతికారంతో రగిలిపోతున్న మావోయిస్టు బలగాలు దండకారణ్యంలో అనేక చోట్ల మందు పాతరలు అమర్చరాని, పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలకు సమాచారం ఉన్నప్పటికి స్పెషల్ పార్టీ బలగాలు, అంత్యంత ధైర్య సాహాసాలతో, జవాన్లు అంబుష్‌మెడ్ అటవి దండకారణ్యంలోకి మావోయిస్టులను ఎదుర్కొవడానికి రోజు రోజుకు వాగులు, వంకలు, కొండలు, గుట్టలు దాటుతూ, మావోయిస్టులను ఎరివేయడానికి ముందుకు సాగిపోతున్నారు. ఈ తరుణంలో స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలను అపరేషన్ కగార్‌ను అడ్డుకోవడానికి నక్సల్స్ ఈ ఆగయిత్యానికి పాల్పడినట్లు పోలీస్ అధికారులు బావిస్తున్నారు. అతి పెద్ద వాహనం అంత ఎత్తుకు ఎగిరి 15ఫీట్లకు పైగా గోతులు పడి, చెల్లచేదురైన జవాన్ల మృతదేహాలు, మాంసపు ముద్దలు, చెట్లపై పడి, ఆకులపై రక్తం చిందడం, తోటి జవాన్లను కంటతడి పెట్టిస్తుంది. తీవ్ర గాయాలపాలైన మిగతా జవాన్లను సమీపంలో ఉన్న పెద్ద హాస్పిటల్స్‌కు హెలికాప్టర్‌లో తరలించినట్లు తెలుస్తుంది. జరిగిన సంఘటనపై చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం ప్రత్యేక విచారణకు ఆదేశించడంతో, ఉన్నతాధికారుల బృందం మందు పాతరలో పేలిన ప్రాంతంలో సమగ్ర విచారణ జరుపుతున్నారు. మృతి చెందిన జవాన్ల వివరాలు గుర్తించి విడుదల చేయవల్సి ఉంది. సంఘటన జరిగిన అటవి ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీస్ బలగాలు, దండకారణ్యంలో జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మృతి చెందడం, మావోయిస్టులు ప్రతికార చర్యగా మందు పాతరలు పేల్చడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంక ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియవల్సి ఉంది. జరిగిన ఈ సంఘటనతో దండకారణ్యంలోని ఆదివాసీ గూడాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. దండకారణ్యంలో ఎప్పుడు ఏం జరగబోతుందోనన్న భయంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# టి.జి.ఓ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల విస్తరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యుల నియమించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజ్యాంగం లోని నిబంధనల ప్రకారం డిసెంబర్ 11, సిరిసిల్ల జిల్లా లో నిర్వహించిన సమావేశంలో 3 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా ఆఫీస్ బెరియర్స్ ఎంపిక చేశారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా శివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి.హెచ్.ఎం. ఎల్ మోతిలాల్, జాయింట్ సెక్రెటరీగా ఈఈ రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో డిఎంఎ గా పనిచేస్తున్న జి.అనిల్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరి గా జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వేములవాడ మిషన్ భగీరథ గ్రిడ్ చెందిన ఏఈఈ కంది వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన ఆఫీస్ బేరర్స్ నియామక పత్రాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందజేశారు .అధ్యక్షులు సమర సేన, సెక్రెటరీ జబీ,సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజిద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, కవిత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మంత్రి కప్ 2024లో భాగంగా జగిత్యాల జిల్లా క్రీడాకారుల రాష్ట్ర స్థాయి పతకాలు సాధించిన సందర్భములో సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (ఎల్బి), అదనపు కలెక్టర్ (రెవిన్యూ), రెవిన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారుల ఆధ్వర్యములో బాక్సింగ్ (తేజస్విని బీఫ్ సిల్వర్, వి అఖిల్ కాంస్య, జే బాలాజీకాంస్య), యోగాలో సాయి ప్రసన్నకాంస్య, కే మిక్సిత్‌గోల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో బి శ్రావణికాంస్య, కే పూజితకాంస్యం, పి.జ్యోత్స్నసిల్వర్, ఐశ్వర్యసిల్వర్, స్వాప్నిక గోల్డ్ రాష్ట్ర స్థాయి క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులకు మెడల్ బహుకరించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డా.కోరుకారు. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓటర్ల జాబితా తుది ప్రచురణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఆరో తేదీన ఓటర్ల జాబితా తుది ప్రచురణ ను విడుదల చేసారు .జగిత్యాల జిల్లాలో ఈనెల ఆరవ తేదీ నాటికి 7,20,566 మంది ఓటర్లు నమోదు చేసుకున్నారు. అలాగే సర్వీస్ ఓటర్లు 237 నమోదయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గారు రిజిస్టర్ నేషనల్, స్టేట్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు ప్రచురణ చేసిన కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ జాబితాను అందజేశారు. ఆయా పార్టీల ప్రతినిధుల నుండి అభిప్రాయాలను సేకరించారు.

# మానవత్వం చాటిన బీర్పూర్ పోలీసులు

ప్రభాత వార్త , బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పోలీసులు చేస్తున్న సహాయ కార్యక్రమాలకు హాట్స్ ఆఫ్ బీర్పూర్ పోలీసులు అంటున్న బీర్పూర్ మండల ప్రజలు. బీర్పూర్ మండలంలో క్రైమ్ రేటును అదుపులో ఉంచడానికి కాకుండా ఏదైనా సమస్య ఉన్న వారికి కూడా తమకు వీలైన సహాయాన్ని అందిస్తూ మానవత్వాన్ని వివరాల్లోకి వెలితే బీర్పూర్ మండలంలో మతిస్థిమితం కోల్పోయి ఒంటిపై బట్టలు లేకుండా రోడ్డుపై తిరుగుతున్న వ్యక్తి ని బీర్పూర్ కానిస్టేబుళ్లు శ్రీకాంత్. సత్యనారాయణ లు మతిస్థిమితంలేని వ్యక్తిని చేరదీసి అతనికి బట్టలువేసి, ఆకలిగా ఉంటే అన్నం పెట్టి వివరాలు తెల్సుకొని అతని కుటుంబీకులకు సమాచారం అందచేశారు. పోలీసులు అంటే వీళ్లలా ఉండాలని చెప్పే సాటి పోలీసులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పోలీసులు చాటిన మానవత్వానికి బీర్పూర్ ఎస్.ఐ. కుమారస్వామి మరియు మండల ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# రామగుండం కమిషనరేట్‌లో చైనా మాంజ నిషేధం

– రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మాంజపై నిషేధం ఉందని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా చైనా మాంజ అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాల మేరకు రామగుండం కమిషనరేట్‌లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజ విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారని, అదే క్రమంలో గాలి పటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకమున్నాయని, కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చైనా మాంజ విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజ వినియోగించకుండా ఎవరికి హానీ కలగని కలగని సాధారణ దారంతో గాలి పటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజ విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సిపి సూచించారు.

# గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కొటం సతీష్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ శ్రేణులు సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్ర పటాలకు కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాదరబోయిన రవి కుమార్, దీటి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి ఎకరాకు 12వేల రూపాయల చొప్పున రైతు భరోసా పథకం, వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేయాలని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతపల్లి ఎల్లయ్య, కోలిపాక సుజాత, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, ముక్కల శ్రీనివాస్, యుగంధర్, సింహాచలం, దాసరి విజయ్, ఆడెపు దశరథం, నజీముద్దీన్, గద్దం శ్రీనివాస్, మాలెం మధు, బూర్ల శ్రీనివాస్, ఎండి.గఫూర్, బాబు మియా, కుడుదుల శివ, వెంకట రమణ, మద్దెల శ్రీనివాస్, పూసాల శ్రీనివాస్, సది, అల్లి శంకర్, గౌస్ బాయ్, ఆవిద్, నాంపల్లి, దొంతల కిరణ్ తదితరులున్నారు.

# మాజీ మంత్రి మాతంగి నర్సయ్య విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త.

మేడారం అసెంబ్లీ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాతంగి నర్సయ్య విగ్రహ ప్రతిష్టాపనకు గోదావరిఖని ఎఫ్‌సిఐ గౌతమీ నగర్ సెంటర్‌లో సోమవారం భూమి పూజ చేశారు. మాజీ మంత్రి మాతంగి నర్సయ్య తనయ మాతంగి సునీత, తనయుడు మాతంగి అజయ్ కుమార్‌లు, మాతంగి నర్సయ్య కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐరుకుల్ల రాజనర్సయ్య, కార్పొరేటర్లు జెట్టి జ్యోతి రమేష్, అడ్డాల స్వరూప రామస్వామి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, మైస రాజేష్, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ నాతరి రాయమల్లు భూమి పూజ చేశారు. మాజీ మంత్రి మాతంగి నర్సయ్య ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐరుకుల్ల రాజనర్సయ్య, కొంకటి లక్ష్మణ్, ఐరుగురాల కిష్టయ్య, మద్దెల దినేష్, మాతంగి రేణుక, పొగాకుల కొమురయ్య, నిమ్మకాయల ఏడుకొండలు, ఐరుకుల్ల కనకయ్య, జినుక ఉదయ్, బొట్ల స్వామి, కృష్ణ స్వామి, బొట్ల పోచయ్య, అభిమానులు బైరెడ్డి శ్రీనివాస్, ఐరుకుల్ల అన్వేష్, కిషన్ రెడ్డి, కుమ్మరి సత్యం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# నేడు గానకోకిల కళానికేతన్ వార్షికోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కళలకు పుట్టినిల్లుగా పేరు గాంచంగా కళలను, కళాకారులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో గత 32 ఏళ్ల క్రితం స్థాపించిన "గానకోకిల కళానికేతన్"కళా సంస్థ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం జగిత్యాలలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు మాన్యం రవికుమార్ తెలిపారు. జగిత్యాలలో సోమవారం రవికుమార్ మాట్లాడుతూ 32 ఏళ్లుగా కళాకారులను, కళలను ప్రోత్సహిస్తూ వస్తున్నామని అందులో భాగంగా 32 వ వార్షికోత్సవ సందర్భంగా వివిధ కళలలో ప్రావీణ్యం పొందిన 10 మంది కళాకారులను గాన కోకిల నంది పురస్కారాలను అందిస్తున్నామని రవికుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వెన్షన్ లో మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగే వార్షికోత్సవానికి పుష్ప 2సింగర్ లక్ష్మి,టివి సీరియల్స్ ఆర్టిస్టులు పూజ నాగేశ్వర్, లాస్య స్మైలీ లు ముఖ్య అతిథులుగా హాజరువుతున్నారని చెబుతూ పెద్ద సంఖ్యలో కళాకారులు,కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్సీ చే ఫర్నిచర్ స్టోర్ ప్రారంభం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్లో గల సాయిబాబా టెంపుల్ ముందు శ్రీవిద్య ఫర్నిచర్, హోమ్ అప్లయెన్సెస్ స్టోర్ను సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తో పాటు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్,జగిత్యాల టౌన్ సీఐ వేణు గోపాల్, స్టోర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి ఆర్జీ 1లో క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో వివిధ కేటగిరిలలో క్యాటగిరి 1 నుంచి 6 వరకు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు స్థానిక ఆర్‌సిఓఏ క్లబ్‌లో క్వార్టర్ అలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో క్వార్టర్ కౌన్సెలింగ్ సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొత్తం 384 క్వార్టర్లకు గాను 41 మందికి అర్హత, క్యాటగిరి, పదవీని బట్టి ఆయా క్వార్టర్లను కేటాయించారు. ఎస్‌ఓటుజిఎం గోపాల్ సింగ్, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రవణ్ కుమార్, హనుమంత రావు, సంక్షేమాధికారులు గణేష్, ఇక్బాల్ షరీఫ్, దేవావారి, రవీందర్, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులున్నారు.

# కాళ్లు మొక్కిన కనికరించని ఖాకీలు..!

**-బైక్ ఆపకుండా వెళ్లాడని ఇంటికి వెళ్లి చితకబాదిన పోలీసులు**

**-ఎస్సై సందీప్, కానిస్టేబుల్ రాకేష్ పైన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితుడు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ అనే వ్యక్తి కొడిమ్యాల మండల ఎస్సై సందీప్, సిబ్బంది రాకేష్ లు తనను తీవ్రంగా కొట్టాడని కొట్టడంతో తన చెవి కర్ణభేరి పగిలిపోయిందని, తీవ్ర గాయాలపాలైనట్టు తనపై దుర్భాష లాడుతూ మూర్ఖత్వంగా వ్యవహరించి తన భార్య పిల్లలు, తల్లి తండ్రి బ్రతిమిలాడిన పట్టించుకోకుండా ఇంట్లో నుండి ఈడ్చుకెళ్ళి కొట్టారని ఈనెల 6 తేదీ సోమవారం రోజున జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌కి ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయం లోనికి వెళితే బాధితుడు రాజేందర్ ఈనెల 4వ తేదీన రాత్రి సుమారు 910 గంటల సమయంలో కొడిమ్యాల గ్రామ బస్టాండ్ నుండి తన ఇంటికి వెళ్తుండగా అక్కడ కొడిమ్యాల పోలీసులు వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించినట్లు అట్టి విషయం బాధితుడు రాజేందర్ చూడకుండా బైక్ ఆపకుండా వెళ్లాడని రాజేందర్ ఇంటికి వెళ్లి తన ఇంటి ముందు రాజేందర్ ఎవరు రాజేందర్ నువ్వేనా అని బయటకు తీసుకువచ్చి బ్రతిమిలాడిన కనికరించకుండా లాటి విరిగేలా ఎస్సై సందీప్ కానిస్టేబుల్ రాకేష్ లు కొట్టారని చెవిపై కొట్టడంతో కర్ణభేరి పగిలిందని బాధితుడు తన ఆవేదన వ్యక్తం చేశాడు. చుట్టుపక్కల వారు చూస్తుండగా తనపై పోలీసులు దాడి చేశారని తన భార్య పిల్లలు బ్రతిమిలాడిన పట్టించుకోకుండా దుర్భాష లాడుతూ తీవ్రంగా కొట్టారని బాధితుడు రాజేందర్ తనకు న్యాయం చేయాలని తన మెడికల్ రిపోర్ట్స్ తీసికొని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కి ఫిర్యాదు చేశారు.

## వైద్యానికి,విద్య కు హబ్‌గా జగిత్యాల మారింది

- జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్

సారంగాపూర్ ప్రభాత వార్త :



వైద్యానికి,విద్య కు హబ్ గా జగిత్యాల మారింది అని జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ అన్నారు మండలము లో ని పోచంపేట గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. నాగునూర్,పోచం పెట్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు ముఖ్యం అని అన్నారుసేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు అని అన్నారుటీకాల విషయం లో ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు.జగిత్యాల లో మెడికల్ కాలేజి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి రాష్ట్రం లోనే మొదటి అనుమతి జగిత్యాల కు వచ్చిందన్నారు 14 కోట్ల తో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయన్నారు.ప్రజల అవసరాల నిమిత్తం ప్రజల డబ్బు ప్రజలకు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ప్రజా ప్రతినిధుల భాధ్యత అన్నారు.జగిత్యాల జిల్లా కు 16 మంజూరు కాగా జగిత్యాల నియోజకవర్గం లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 14 పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయి అని అన్నారు.వైద్యానికి,విద్య కు హబ్ గా జగిత్యాల మారింది అన్నారు .తనది కాంగ్రెస్ కుటుంబ నేపథ్యం అని,నియోజకవర్గం అభివృది కి నిరంతరం కృషి చేస్తా అన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ రమేష్,ఉప సర్పంచ్ సంధ్య రమేష్, పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు శేఖర్ గౌడ్,రాజేందర్ రెడ్డి, ఎంపిడిఒ గంగాధర్, ,గ్రామ మండల నాయకులు,అధికారులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



జగిత్యాల పట్టణంలోని ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాను సారంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసినారు.ఈవీఎంల భద్రత ప్రతి నెల చేసే తనిఖీలో భాగంగా ఈరోజు సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్‌లత, ఆర్డిఓ మధు సుదన్, ఎలక్షన్ సూపర్డెంట్,ఎమ్మార్వో పాల్గొన్నారు.

## నర్సరీలను తనిఖీ చేసిన డిఆర్డిఓ

రామగిరి ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి(డి ఆర్ డి ఓ) కాలిందిని మండలంలోని నాగేపల్లి, నవాబుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీలను, సామూహిక మరుగుదొడ్లను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న అన్ని బ్యాగులలో విత్తనాలను వెంటనే నాటించాలని,షిఫ్టింగ్ గ్రేడింగ్ వెంటనే చేయించాలని, కలుపుతీసి రోజు నీటిని అందించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజరాణి, కార్యదర్శి స్వప్న, ఏపీఓ లక్ష్మణ్, టి ఏ లు సుప్రియ, అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్,వన సేవకులు పాల్గొన్నారు.

## సాగుకు సరిపడు నీటిని విడుదల చేయాలని తాసిల్దార్ కు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలోని ఏడవ నెంబర్ కాలువ నుండి మల్లారెడ్డిపేట శివారుకు నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారము రైతులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఏడవ నెంబర్ కాల్వ కింద దాదాపు 500 ఎకరాల సాగుభూమి ఉండి అందుకు సరిపడే నీరు మాకు ఇవ్వడం లేదని తెలిపారు. నీరు విడుదల చేసిన భూములకు సరిపడు నీరు అందడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడే నీరు ఇవ్వాలని ఎన్నిసార్లు విన్నవించినా అంతే నీరు వస్తుందని అధికారులు చెప్తున్నారని వివరించారు. భూములకు పూర్తిస్థాయిలో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లగిశెట్టి భూపతికి భూపతికి అందజేసిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పలువురు రైతుల పాల్గొన్నారు.




## కారు బైకు డీ...ముగ్గురికి గాయాలు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని వంతడుపుల గ్రామ శివారులో సోమవారం ఉదయం కారు బైకును ఢీకొట్టడముతో బైకు పై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి . ఒక్కరికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వల్లంపట్ల గ్రామానికి చెందిన రామంచ శంకరయ్య తన బైక్ పై భార్య కూతురుతో నర్సక్క పేట నుండి స్వగ్రామానికి వస్తున్న నేపథ్యంలో వంతడుపుల శివారులో నున్న బ్రిడ్జ్ వద్ద రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుండి ఇల్లంతకుంట వెళ్తున్న ఉద్యోగి కారు బైకు ను ఢీకొనడంతో శంకరయ్య కు స్వల్పంగా ,భార్య మంజుల కూతురు శిరీషకు తీవ్ర గాయాలయ్యాయి . చికిత్స నిమిత్తం ముగ్గురిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు .

## ఉపాధి చూపండి

-దివ్యాంగులైన ముగ్గురు పిల్లల పోషణ భారమైందని ఆవేదన

-ఆత్మ హత్యకు అనుమతించండి

-జగిత్యాల జిల్లా ప్రజావాణిలో మహిళ వినతిపత్రం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించి తనకు ఉపాధి చూపాలని లేనిపక్షంలో కారుణ్య మరణా నికి అయినా అనుమతించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన ప్రజా వాణిలో కలెక్టర్కు వినతిపత్రం అందజేసింది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన నక్క సునీ తప్రజావాణిని ఆశ్రయించింది. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ముగ్గురు మానసిక దివ్యాంగులైన పిల్లలతో ఉపాధి లేక పోషణ భారంగా మారిందని ఆవేద నవ్యక్తం చేసింది. తన భర్త ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వలస వెళ్లినట్లు చెప్పింది. పీజీ స్పెషల్ బీఈడీ చదివిన తనకు కాంట్రాక్టు పద్ధతిలో ఏదైనా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. తనకు ఉద్యోగం ఇవ్వడానికి 370 జీవో అడ్డుగా ఉందని అధికారులు చెబుతున్నారని, కనీసం తన భర్తకైనా ఏదో ఒక ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నది. అయితే ఇటీవల డీఎస్సీలో 40 మార్కులు సాధించినట్లు తెలిపింది. ఉద్యోగం ఇవ్వడం సాధ్యం కానిపక్షంలో ముగ్గురు పిల్లలతో సహా తనకు ఆత్మహత్యే శరణ్యమని అందుకే కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరింది.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలకు ఒక వరం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జనవరి 26 నుంచి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరాన రూ. 12 వేలు, భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీ లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ. 12 వేలు చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం హర్షిస్తూ సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. స్థానిక అమరవీరుల స్తూపం ప్రధాన రహదారిపై టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమ నాయకులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హనుమాన్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లోబడి హామీలు నెరవేరుస్తుందన్నారు, జనవరి 26 నుంచి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలే కాకుండా తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజాం, కోటిలింగం, రాజనర్సు, రాగుల అంజిరెడ్డి ,మండల యూత్ అధ్యక్షుడు గంగి స్వామి, దేశెట్టి రాజశేఖర్, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, బంగ్లా రాజు గౌడ్, జంగం రాజు, ఎడబోయిన ప్రభాకర్, అజ్మీర భాస్కర్, పిట్ల వెంకటి ,గుడి కాడి బాలయ్య, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రవీణ్ కుమార్, చంద్రం యాదవ్, లక్కం బాబు, లక్ష్మణ్, లచ్చయ్య, అంజా గౌడ్, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నాం

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్, ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్ మండల కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ లో 1 కోటి 13 లక్షల విలువగల 113 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను,23 లక్షల 47 వేల విలువ గల 58 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రోజు 18 గంటలు కష్టపడి రాష్ట్రానికి గాడిని పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నారన్నారు.గత ప్రభుత్వం గల్ఫ్ లో మరణించిన వారికి 5 లక్షలు ఇస్తానని మోసం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ లో మరణించిన వారికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడంతో పాటు వారికి ప్రత్యేక పాలసీ తేవడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ , ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రైతులకు దేశ చరిత్రలో ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మన ప్రాంతంలో వరద కాలువతో పాటు, శ్రీరాంసాగర్, పోచంపాడు వంటి అనేక ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలలో లబ్ది పొందడానికి శిలాఫలకాలు వేశారు తప్ప రైతులపై ప్రేమతో మాత్రం కాదన్నారు. ఇప్పటికే కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ప్రజా ప్రభుత్వంలో కుడి ఎడమ కాలువల నిర్మాణానికి సుమారు 526 ఎకరాల సేకరణకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో గ్రామసభలు నిర్వ హించి భూ సేకరణపై అభిప్రాయాలు సేకరిం చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా వర్తించదని వ్యవసాయ యోగ్యం కాని భూములకు మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూముల రైతు భరోసా వర్తించదన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఈ జనవరి 26 నాటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు కొత్త పథకం అమల్లోకి తెచ్చిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సాయం పంపిణీ చేస్తుందని, జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఘనంగా ప్రారంభం కానుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు లబ్ధి పొందనున్నారని, భూమి లేని పేదలను ఆదుకోవాలని ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలువబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

భీమారం, ప్రభాతవార్త;



రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకులు అన్నారు. ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ భీమారం మండల కేంద్రంలో టపాకాయలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి గణేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్ సీనియర్ నాయకులు నర్సింగరావు, తాజా మాజీ సర్పంచ్ లచ్చునాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, బొమ్మెన ప్రశాంత్, పల్లి భీమయ్య, చెక్కపల్లి శంకర్, సురుకంటి రాజారెడ్డి, దువ్వస గంగాధర్, గంట గంగరాజం, ఉత్కం శంకర్, చుక్క తిరుపతి, కొత్తపెల్లి అజయ్, అడ్లగట్ట ప్రేమ్, సుమలత, మాజీ సర్పంచ్ బాలసాని లహరిక, గుగ్గిళ్ళ గంగాధర్, మొగుళ్ళ మధు, చెప్పెల్లి నాగరాజ్, అవ సాగర్, పుట్ట రాజేందర్,జిన్నా వినీత్, అవ శంకర్, పెద్దిరెడ్డి స్వామి, ఎర్రల రాజేష్, పెద్దులు మధు, మనోజ్, ఎండి రఫీ మరియు మహిళలు, రైతులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

భీమారం, ప్రభాతవార్త;



భీమారం మండల కేంద్రంలో 33/11కేవి సబ్ స్టేషన్ మంజూరి చేసిన సందర్భంగా మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో సబ్ స్టేషన్ మంజూరి అయినందున మండల మరియు గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, తాజా మాజీ సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, ఉప సర్పచ్ బస్వర్జుల రాజు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ఉత్కం శంకర్ గౌడ్, రాజాబోష్, అరె నర్సయ్య, గుండేటి సత్యనారాయణ, బొమ్మెన ప్రశాంత్, పల్లి భీమయ్య, చెక్కపల్లి శంకర్, పెద్దిరెడ్డి స్వామి, సురుకంటి రాజారెడ్డి, దువ్వస గంగాధర్, గంట గంగరాజం, చుక్క తిరుపతి, కొత్తపెల్లి అజయ్, అడ్లగట్ట ప్రేమ్, సుమలత, మాజీ సర్పంచ్ బాలసాని లహరిక, గుగ్గిళ్ళ గంగాధర్, చెట్పెల్లి నాగరాజ్, అవ సాగర్, పుట్ట రాజేందర్, అవ్వ శంకర్, ఉత్కం శంకర్, పెద్దిరెడ్డి స్వామి రెడ్డి, ఎండి రఫీ మరియు గ్రామ యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

## ఆలయ ఆవరణలో షెడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలం నాగులపేట్ గ్రామంలోని నాగులమ్మ దేవాలయ ఆవరణలో నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ ధర్మపురి రూ. 3 లక్షల 50వేల నిధులను మంజూరు చేశాడు. ఇట్టి నిధిల మంజూరి ప్రెసిడెంట్ కాపీని ఆలయ చైర్మన్ సంఘ భీమ లింగం కు కోరుట్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యవర్శి యాదగిరి బాబు, 0తీది మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండల ఇంచార్జి వెలేటి నరేంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు పంచిరి విజయ్, మండల తీరిశి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ నిధుల మంజూరి కోసం సహకరించిన ఎంపీ ధర్మపురి అర్వింద్ కు స్థానిక బీజేపీ బూత్ కమిటీల అధ్యక్షులు సంఘ భీమలింగం, బండ వంశీకుమార్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఓ బి సి మోర్చా అధ్యక్షుడు చల్ల రంగారెడ్డి మండల కార్యదర్శి సంకు నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, మాజీ సర్పంచులు గుగ్గుల తుకారాం గౌడ్ తోట శారద లింగారెడ్డి, నాయకులు రాజేంధర్, చక్రపాణి, భూమానందం, రాజ రెడ్డి, వంశీ, భీమ లింగం, గంగారం, భరత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాత వార్త:

పట్టణంలోని మున్సిపల్ సమావేశం మందిరంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. భారతదేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రద్ధాంజలి గటిస్తూ రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ సమావేశం ద్వారా 23 అంశాలను ప్రవేశపట్టగా కౌన్సిల్ సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, డి. ఇ.ఇ సురేష్, మేనేజర్ సి.హెచ్ శ్రీనివాస్, టి.పి.ఓ ఎ. ప్రవీణ్ కుమార్, జె.ఎ.ఓ వి. శివకుమార్, ఏ.ఇ అరుణ్ కుమార్, కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలను తప్పక పాటించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



వాహనదారులు ప్రతి ఒక్కరు రహదారుల భద్రత నియమాలను పాటించాలని కోరుట్ల ఎస్సై రామచంద్రం అన్నారు. పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామచంద్రం గౌడ్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని, మైనర్ లు వాహనాలు నడపకూడదన్నారు. జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని,హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సెలిన్ బారి,కరస్పాండెంట్ ఏం ఏ బారి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కథలాపూర్, ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ పెద్దలు ఆది శ్రీనన్న పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. రైతు రుణమాఫీ,ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్,రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలాంటి పథకాల అమలుకాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఆదాయ మార్గాలు కుంటుపడినా, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో సైతం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటున్న పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ నారాయణ రెడ్డి, పిసిసి సభ్యులు తొట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీహరి వెలిచాల సత్యనారాయణ పులి హరిప్రసాద్ లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభావంతుల వెలికితీసేందుకు క్రీడలు దోహదం చేస్తాయి

## సీఎం కప్ టోర్నమెంట్ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

### బి సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్2024 టోర్నమెంట్ నిర్వహించిన్నట్లు ఆయన అన్నారు. జగిత్యాల జిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన టోర్నమెంట్ లో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు జగిత్యాల కలెక్టర్ బి సత్య ప్రసాద్ ప్రజావాణి ఆడిటోరియంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడల్లో కూడా పాలు పంచుకొని శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని వారు అన్నారు. శారీరక దృఢత్వం వల్ల మానసిక స్థైర్యం పెంపొందుతుంది అని హితవు పలికారు. అనంతరం జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి టీ జీ ఆర్ ఎస్ జే సీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జగిత్యాల కు చెందిన కోలాపురి తేజస్విని 44 కేజీల బాక్సింగ్ పోటీలలో బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా విజేత ను కలెక్టర్ బి సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత తదితరులు ప్రశంసించారు. బాలుర బాక్సింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో జగిత్యాల పురాతన పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థి వి.అఖిల్ రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం, అలాగే కళాశాల విద్యార్థుల విభాగం లో జగిత్యాల కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి జె బాలాజీ బాక్సింగ్ లో తృతీయ స్థానంలో నిలిచారు. ఇందులో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానస, పీటీ మధులిక, కేసులో ఇండియా బాక్సింగ్ కోచ్ ఎన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. యోగ పోటీలో; జగిత్యాల పట్టణానికి చెందిన కేజీఆర్ హై స్కూల్లో ఏడవ తరగతి విద్యార్థి ఎల్ సాయి ప్రణయ్ యోగ పోటీలలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్లగట్ల సనత్ కుమార్, యోగ మాస్టర్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లి మోడల్ స్కూల్ 21 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం మోడల్ స్కూల్ ను సందర్శించి వసతి సౌకర్యాలను విద్యార్థినులను అడిగి తెలుసు కున్నారు మోడల్ స్కూల్ లో ప్లే గౌడ్ డైనింగ్ హాల్ స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఏర్పాటుకు హామీ ఇచ్చారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 20 కోట్ల తో పోలాస వ్యవసాయ కళాశాల లో భవనం పూర్తి చేయటం జరిగిందని 100 కోట్ల తో చల్గల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు అయింది అని విద్యార్థులు విద్య తో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలు పట్ల అవగాహన అలవర్చుకోవాలి అని కేజీబీవీ పాఠశాల రూరల్ మండలనికి ఏర్పాటుకు ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా ఉన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత దేవి ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపిడిఓ రమాదేవి దీని మిలింద్ ప్రిన్సిపాల్ సరిత దేవి లీశివీ రవి బాబు లీనివీ గాయత్రి తిని రాజమల్లయ్య నాయకులు బాలముకుందం రజిత శేఖర్,బోడ్డు దామోదర్, దుమాల తిరుపతి నాగిరెడ్డి గంగారెడ్డి ఆరే రవి నక్క హరీష్ సత్తయ్య కార్యదర్శి మహేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోనీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న జీవన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో జన్మదినాలు జరుపుకొని ప్రజలకు సేవలు అందించాలని దేవుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొగల్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీజగిత్యాల జిల్లా సెక్రెటరీ పుప్పాల రాజశేఖర్ ఉప సర్పంచ్ నరేష్ సునీత మెడపట్ల శేఖర్,తోట సతీష్, ప్రశాంత్,రాము, గంగారెడ్డి, రాజు, చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2025 సడక్ సురక్ష అభియాన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లి ఆర్ డి ఏ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై దిశానిర్దేశం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం భారిన పడకుండా జాగ్రత్తలు పాటించడం ప్రతి ఒక్కరి భాధ్యతగా ఉండాలని బైక్ కారు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ సీట్ బెల్ట్ ను ధరించాలని జగిత్యాల నుండి చక్ గల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు వేయటం వల్ల రోడ్డు ప్రమాదాలు ముఖం పట్టాయని జగిత్యాల నుండి అనంతారం వరకు సైతం బ్లాక్ స్పాట్ నాలుగు లైన్ల రహదారికి కృషి చేస్తున్నానని తల్లి దండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని జాగ్రత్త వహించాలి అని ప్రజా ప్రతినిధులు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టినా పాటించాల్సింది ప్రజలె అని అన్నారుఈ కార్యక్రమంలో డి టి ఓ శ్రీనివాస్ ఎంవిఐ వెంకన్న ఏ ఎం వి ఐ రామరావు రియాజ్ నాయకులు నాడేం శంకర్ ఆంజనేయులు యం ఏ ఆరిఫ్ శ్రీకాంత్ అభి గిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉపకార వేతనాలకు దరఖాస్తుల గడువు పొడగింపు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

202425 న విద్యా సంవత్సరమునకు గాను ఎస్సి, ఎస్టీ,బిసి,ఓసి, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ (ఉపకార వేతనములు) లకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు తేదీ పొడగింపునకు సంబంధించి వివరాలను సోమవారం ఒక ప్రకటనలో అధికారులు వెల్లడించారు

# జగిత్యాల వార్త

# జాతీయస్థాయికి ఎంపిక కావాలి

### అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




గత నెలలో స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలలో ఎంపికైన 22 మంది మంది విద్యార్థులు ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుచున్న రాష్ట్రస్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన , రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన లో పాల్గొనుటకు వెళుతున్న విద్యార్థుల బస్సుకు అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై మన జగిత్యాల జిల్లాకు గుర్తింపు తేవాలని వారు కోరారు ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్ డిసిఇబి సెక్రెటరీ మురళీ మనోహర చారి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు గైడ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఇందిరమ్మ మహిళ శక్తి కుట్టు మిషన్ స్కీం 202425 క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్, ఆన్లైన్ ద్వార దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు ఆహ్వానిస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా అమలు చేయబడుచున్న ఈ పథకములో 202425 ఆర్థిక సంవత్సరానికి, క్రిస్టియన్ మైనారటీ మహిళలకు ఇందిరమ్మ మహిళ శక్తి కుట్టు మిషన్ స్కీం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని సంబంధిత శాఖ పత్రిక ప్రకటనలో సూచించారు.

# దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోనీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న జీవన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో జన్మదినాలు జరుపుకొని ప్రజలకు సేవలు అందించాలని దేవుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొగల్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీజగిత్యాల జిల్లా సెక్రెటరీ పుప్పాల రాజశేఖర్ ఉప సర్పంచ్ నరేష్ సునీత మెడపట్ల శేఖర్,తోట సతీష్, ప్రశాంత్,రాము, గంగారెడ్డి, రాజు, చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టిఎస్ 2025 సంఘ డైరీ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కలెక్టర్ బుడుమజ్జి సత్య ప్రసాద్ కి పి ఆర్ టి యు టి ఎస్ 2025 సంఘ డైరీని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాళ్ళ అమర్నాథ్రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్, రాజేందర్ రెడ్డి, భూపతి రావు, సారంగాపూర్ మండల అధ్యక్షులు శంకరయ్య.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి 26 వేల వేతనం అందించాలని సిఐటియు ఉపాధ్యక్షులు ముశం రమేష్ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తు సంవత్సరము నుండి ముఖ్యమంత్రి కి మొదలుకొని అందరికీ వినతి పత్రాలు ఇచ్చిన కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తాం కనీస వేతనాలు అమలు చేస్తామని చెప్పడం జరిగింది అన్నారు. అధికారంలోకి వచ్చిన కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఐదు సంవత్సరాల క్రితం కుంభమేళ సందర్భంగా. మున్సిపల్ కార్మికుల కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్నంత మాత్రాన కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. మళ్లీ కుంభమేళ వస్తుంది ఐదు సంవత్సరాలు గడిచినా మున్సిపల్ లో కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు జరగలేదన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మున్సిపల్ కార్మికులను దేవుళ్ళతో పోల్చిండు కడుపు నింపే పని మాత్రం చేయలేదు కాళ్లు గడిగిన దేవుళ్ళతో పోల్చిన మున్సిపల్ కార్మికుల బతుకులు మారవు బతుకులు మారాలంటే వాళ్లకు కనీస వేతనం అమలు చేయాలిని అన్నారు. వెంటనే బకాయి వేతనాలు



విడుదల చేసి, పెండింగ్లో ఉన్న ఆరు నెలల పిఆర్సి వెంటనే ఇవ్వాలనీ లేని పక్షంలో కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నదాత గణేష్. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసార శంకర్ పట్టణ అధ్యక్షులు సుల్తాన్ నరసయ్య, రెడ్డి మల్ల రాజయ్య, రవీందర్ , శ్రీనివాస్ మమత. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గురు గోవింద్ సింగ్ జయంతి వేడుకలు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని ఆదర్శనగర్ లో సిక్కు వాడలో సిక్కుల గురువు గురు గోవింద్ సింగ్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం పాల్గొని, సిక్కు మతస్తుల కోసం ఆయన చేసిన సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో చరణ్ సింగ్, మార్గంగాధర్, జాజాల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :



వాహనాలపై ప్రయాణ సమయంలోరోడ్డు భద్రతపై వాహనదారులు ,విద్యార్థులు ,ప్రజలు అవగాహన కలిగి ఉండాలని గొల్లపెల్లి ఎస్ఐ చిర్ర సతీష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసం సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ ఐ మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. అత్యధిక రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకపోవడం వలన ప్రమాదాల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు భద్రత మాసంలో ఎస్ఐ శ్రీధర్ రెడ్డి అవగాహన

బుగ్గారం ప్రభాతవార్త 6 జనవరి:

జగిత్యాల జిల్లా బుగ్గార మండలం గోపులాపూర్ గ్రామం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతా మాసం సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి పిల్లలకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అందుకు తల్లిదండ్రులతో పాటు శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు చిన్నపిల్లలు వాహనలు నడపరాదని సూచించారు అమ్మాయిలు కానివ్వండి అబ్బాయిలు కానివ్వండి ఎవరైనా మంచి భవిష్యత్తు కోసం చదివి మంచి మార్గంలో మెదులుకొని గ్రామానికి పేరు తీసుకురవలన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామ జిశివీ హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసంలో ఎస్ఐ శ్రీధర్ రెడ్డి అవగాహన

బుగ్గారం ప్రభాతవార్త 6 జనవరి:



జగిత్యాల జిల్లా బుగ్గార మండలం గోపులాపూర్ గ్రామం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతా మాసం సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి పిల్లలకు రోడ్డు భద్రత విషయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అందుకు తల్లిదండ్రులతో పాటు శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు చిన్నపిల్లలు వాహనలు నడపరాదని సూచించారు అమ్మాయిలు కానివ్వండి అబ్బాయిలు కానివ్వండి ఎవరైనా మంచి భవిష్యత్తు కోసం చదివి మంచి మార్గంలో మెదులుకొని గ్రామానికి పేరు తీసుకురవలన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామ జిశివీ హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రిని మించిన శక్తి లేదు

కోరుట్ల, ప్రభాతవార్త ఈ సృష్టిలో గాయత్రిని మించిన శక్తి మరొకటి లేనేలేదని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఖిలఅష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంఖిలో భాగంగా సోమవారం బ్రహ్మవైవర్త మహా పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను అలరించింది. ప్రాచీన సంస్కృత ప్రాక్భాషలో గాయత్రి అనే ఒక చంధస్సు ఉండేదని, దాని ఆధారంగానే గాయత్రి మంత్రం ఉద్భవించిందన్నారు. ఏ జపంలోనైనా గాయత్రి మంత్రమే అత్యంత శక్తివంతమైనదని, ఎన్నిసార్లు ఆ మంత్రం జపిస్తే అంత శక్తి ఉత్పన్నమవుతుందని వివరించారు. కాబట్టి ఆధ్యాత్మికత, భక్తి భావన, పుణ్యం కావాలనుకునే వారికి ఆ గాయత్రి మంత్రమే ఆచరణీయ మార్గమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, రాచమడుగు శ్రీనివాసరావు, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందర వరదరాజన్, మహేష్, రామారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ సాధారణ సమావేశం

– 49వ అంశాలపై సమావేశంలో చర్చ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో అజెండాలో పొందు పరిచిన 49 అంశాలపై సభ్యులు, కో ఆప్షన్ సభ్యులతో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి చర్చించి, అన్ని అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ వార్డులలో చేయాల్సిన పలు అభివృద్ధి పనులపై శానిటేషన్ పరంగా చేయాల్సిన పనులపై సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేష్, వైస్ చైర్మన్ బింగి మహేష్, పాలక వర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎఇలు నరసింహ స్వామి, నర్మద, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## మెట్‌పల్లి వార్త



## జనావాసాల్లో పొగ త్రాగడం నేరం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



జనావాసాల్లో పొగత్రాగడం నేరమని, పొగాకు సేవించడం ఆరోగ్యానికి హానికరమని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండల స్థాయి అధికారులకు మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి అధ్యక్షతన సిగరెట్స్ అండ్ అదర్ టొబాకో ప్రోడక్ట్స్ యాక్ట్ 2003పై సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ..ఈ చట్టం ప్రక్నార పొగాకు లేదా దానికి సంబంధించి సిగరెటు, బీడీ, గుట్కా, పాన్ మసాలా మొదలైనవి చట్ట పరిధిలోకి వస్తాయని, 18 సంవత్సరాల వయసులోపు ఉన్న మైనర్ వయసు వాళ్లకు పొగాకు దీనిని అమ్మడం నిషేధం అని తెలిపారు. టొబాకో కంపెనీ వారు పొగాకు సంబంధించిన ఫ్రీ శాంపుల్ పంపిణీ చేయరాదని, టొబాకో వెండర్స్ అందరూ సేల్ చేయవలెనన్న లైసెన్స్ కలిగి ఉండవలెను. పొగ త్రాగడం పబ్లిక్ ప్లేసెస్, రెస్టారెంట్లు, ప్రజా రవాణా, పనిచేసే ప్రదేశాలు మొదలైనవి నిషేధించడమైనది. ఈ నిబంధనల ముఖ్యమైన ఉద్దేశము టొబాకో ఉత్పత్తులను తగ్గించడం మరియు దేశ పౌరులను హానికరమైన పొగాకు ఉత్పత్తుల నుండి కాపాడడం కోసమేనని, పబ్లిక్ స్థలాలల్లో పొగ త్రాగడం, పొగ ఉత్పత్తులు వాడడం చట్టరీత్యా నేరమని, అతిక్రమిస్తే జైలు శిక్ష లేదా ఫైన్ విధించబడును. టొబాకో రహిత విద్య సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా విద్యాసంస్థల సంస్థకు 100 గజాల పరిధిలో టొబాకో మరియు దాని సంబంధిత ఉత్పత్తులు అమ్మ రాదని చట్టం తెలియజెప్పింది. ఈ చట్టం అమలుకు అందరూ అధికారులు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్, నాయబ్ తహసీల్దార్ రాజ్ మహమ్మద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షమీం సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ రద్దు కోసం వినతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ పెద్దవాగు ను ప్రభుత్వం ఇటీవల ఇసుక రీచ్ గా గుర్తించగా.. ఇసుక రీచ్ వల్ల గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటు తాయని పట్టణంలో ని ఆర్డీవో కార్యాలయంలో, తహసీల్దార్ లకు ఆత్మకూర్ గ్రామస్తుల తరపున గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ సభ్యులతో కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆత్మకూర్ గ్రామానికి కాకతీయ కాలువ నీటి సదుపాయం లేనందున, గ్రామంలో పెద్ద వాగులో ఇసుక తీయడం వల్ల భూగర్భజలాలు అడుగంటి, వ్యవసాయ పంటపొలాలకు ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని, అధికారులు రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని ఇసుక రీచ్ రద్దు చేయాలని విన్నవించారు.

## జాతీయ అవార్డు అందుకున్న అక్కెనపల్లి వినోద్

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలానికి చెందిన అక్కెనపల్లి వినోద్ బెస్ట్ కరాటే మాస్టర్ జాతీయ అవార్డు అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లాల రాధాకృష్ణ చేతుల మీదుగా బెస్ట్ కరాటే మాస్టర్ జాతీయ అవార్డును అక్కెనపల్లి వినోద్ అందుకున్నారు. తనను అవార్డుకు ఎంపిక చేసి అందజేసిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లాల రాధాకృష్ణకు రాష్ట్ర సెలక్షన్ కమిటీకి ఈ సందర్భంగా వినోద్ కృతజ్ఞతలు తెలిపారు. కరాటేలో తాను ఇస్తున్న శిక్షణలను గుర్తించి తనను ఈ అవార్డు ఎంపిక చేసి అందేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎన్ గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బాదె వెంకటేష్ తదితరులున్నారు. బెస్ట్ కరాటే మాస్టర్ జాతీయ అవార్డు అందుకున్న అక్కెనపల్లి వినోద్‌ను ఈ సందర్భంగా మండల ప్రజలు అభినందించారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే పనిచేస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల నుండి 21 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే లో స్వీకరించిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని



అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# పట్టణ అభివృద్ధికి 31 అంశాలతో కౌన్సిల్ తీర్మానం

## మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి మున్సిపల్ సాధారణ సమావేశంలో 31 అంశాలతో కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అధ్యక్షతన ఈ నెల పురపాలక సంఘం యొక్క సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను మరియు పురపాలక సంఘ వర్డ్ ల అభివృద్ధినీ పారిశుద్ధ్య నిర్వహణను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 31 అంశాలతో పొందుపరిచిన ఎజెండాను ఈ సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టగా పాలకవర్గ సభ్యులతో చర్చించి మొత్తం అంశాలను ఈ సాదరణ సమావేశంలో ఆమోదించుకోడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా పురపాలక సంఘ పారిశుధ్య నిర్వహణ,మంచినీటి నిర్వహణలో భాగంగా ఉపయోగించు స్లీపింగ్ మిషన్ల , ట్రాక్టర్ల, ఆటోల, ఇతర వాహనాల కు అవసరమగు మరమ్మత్తులు చేయుటకు సొంత వర్క్ షాప్ ఏర్పాటు చేయించుటకు దాదాపు15 లక్షల రూపాయల నిధులను కేటాయించుటకు తీర్మానించడం జరిగింది అన్నారు. సిరిసిల్ల పట్టణంలో వివిధ వార్డులలో అవసరమగు నూతన సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజల మౌలిక అవసరాల దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక నిధులను కేటాయించుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల పట్టణంకు మంజూరు చేసిన నేషనల్ హైవే 365 బి రోడ్డు అలాట్మెంట్ రూట్ మ్యాప్ ను ప్రస్తుతం ఉన్న మొదటి బైపాస్ రోడ్డు మీదగా కాకుండ పట్టణ శివారు ప్రాంతాలను తాకుతూ కరకట్ట మీదుగా నర్సింగ్ కాలేజ్, జిల్లా పోలీస్ కార్యాలయం, జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో అవతల ప్రాంతాల నుండి వెళ్లేలా నూతన నేషనల్ హైవే 365 బి రోడ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశంలో తీర్మానిస్తూ సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డి. లావణ్య , కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి

## - జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనాలు హెల్మెట్ ధరించి వాహనాల నడపాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విద్యానగర్ లో ద్విచక్ర వాహనదారులకు స్వీట్లు గులాబీ పువ్వులను జిల్లా రవాణాశాఖ అధికారి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి మాట్లాడుతూ వాహనదారుడు కి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని వాహనదారులకు సూచించారు. ఎంవి ఐ వంశీధర్, ఏ ఎం వి ఐ పృధ్వీరాజ్, రజిని, కానిస్టేబుల్స్ సౌమ్య, రమ్య, మల్లేష్ హోంగార్డ్ ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారంతో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో 126 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ , ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండల కేంద్రములో ఉన్న బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని లకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సంధ్యా రాణి పేర్కొన్నారు . జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్ జీవన జ్యోతి సిబ్బందితో కలిసి దాదాపు 300 మంది పిల్లలకు పరీక్షలు చేసినట్లు తెలిపారు . పరీక్షల అనంతరం మందులు అందించారు . ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు . కార్యక్రమంలో పాఠశాల ,ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు ఆరోగ్య సిబ్బంది ,విద్యార్థిని లు పాల్గొన్నారు .

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీ.జీ.ఓ.) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. (టీజీఓ) ల ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టీజీఓ యూనియన్ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు సమర సేన్ దేవానంద్, కార్యదర్శి ఎస్ డీ జబీ ఉల్లా, జిల్లా అధికారుల సంఘం ( డోర్స్) అధ్యక్షులు రవీందర్ రెడ్డి,కార్యదర్శి శేషాద్రి,సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజీద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వి. శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్ , కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అల్లాడి ఆనంద్

ప్రభాతవార్త , ఇల్లంతకుంట:



మండల కేంద్రంలో ఆదివారం అలయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా అల్లాడి ఆనంద్ శర్మ ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ శర్మను ఎన్నుకున్నారు . ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి మొగిల్ల బాబు, పీ.ఆర్.ఓ బండారి నర్సయ్య , కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు . అనంతరం అలయన్స్ క్లబ్ లో విధి విధానాలపై శిక్షణ నిర్వహించారు. సమాజసేవ చేసేందుకు 137తి లయన్స్ క్లబ్ ఏర్పడిందని, క్లబ్ ను ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉండాలని సూచించారు. అలాగే రాబోయే సంక్రాంతి పండగను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడవారికి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయాలనీ, అత్యవసర సమయాలలో ప్రజలను ఆదుకునేందుకు రక్తదానం, అవయవధానం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అంతర్జాతీయ లయన్స్ సభ్యులు శ్రీనివాస్ కోరారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్లు, మహేష్, శ్యామ్, నాగరాజు, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మాజీ సర్పంచులు కూనబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు, మామిడి సంజీవ్, మాజీ ఎంపిటిసిలు కోహెడ భాస్కర్, కీసరి కనుకయ్య, లయన్స్ క్లబ్ జాయింట్ పీ.ఆర్.ఓ పర్స ఐలయ్య, అలయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జ్ దయ్యాల సురేష్, కమిటీ సభ్యులు నార్ల లక్ష్మణ్, తిరుపతి, సత్యనారాయణ, మామిడి రాజెల్లం, సార మల్లేశం, దినేష్, బండారి మాధవి, గడ్డం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



బిసి సంఘ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు మండల అధ్యక్షున్నీ సోమవారం ఏక గ్రీవంగా ఎంపిక చేశారు . జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు సూచన మేరకు ఇల్లంతకుంట మండల అధ్యక్షులు గుంటి మహేష్,ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి, ఉపా ధ్యక్షులు బోయిని రంజిత్, సెక్రటరీ పున్ని సంపత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎగుర్ల శ్రీనివాస్ లకు నియామక పత్రాలను అందజేశారు . బీసీ హక్కులకోసం అందరిని ఏక తాటిపై తీసుక రావడానికి బీసీ లను చైతన్యం చేయాలనీ అధ్యక్షుడు పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, మల్లేశం, బీసీ నాయకులు తిప్పారపు శ్రవణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు .

# కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలములోని సిరికొండ గ్రామానికి చెందిన దాసరి ప్రశాంత్ తండ్రి మల్లేశంను కులం (మాదిగ) పేరుతో దూషించిన వారిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు . అదే గ్రామానికి చెందిన గొల్లపల్లి అజయ్ గౌడ్ ,గొల్లపల్లి అనిల్ గౌడ్ మరియు గొల్లపల్లి కనకవ్వలకు , ఫిర్యాదికి మధ్య భూమి విషయంలో గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు ప్రశాంత్ ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్ ఐ తెలిపారు .ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు .

# ప్రమాదాల నివారణకు

# ప్రత్యేక డ్రైవ్

## రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల కండిషన్ పరిశీలించాలని, అన్ని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈనెల 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్ విద్యాశాఖ తదితర అధికారులతో కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్,ఏసీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు. అక్కడ తక్షణమే భద్రతా ఏర్పాట్లు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారిని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన 82 ప్రాంతాలలో 68 చోట్ల ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మిగతావి కూడా పరిష్కరిస్తామన్నారు. పోలీసు శాఖ నోడల్ అధికారి సమన్వయంతో రోడ్డు భద్రతపై అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ ఈఈ ని ఆదేశించారు. జిల్లాలో కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్నాయని, అలాంటి చోట్ల సూచికలను ఏర్పాటు చేయించాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన కోసం ఒక పాఠశాలలో ట్రాఫిక్ పార్క్ ని ప్రారంభించాలని అన్నారు. ఆర్టీసీ,పాఠశాల బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని, ప్రమాదాల నివారణకు ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రతి బస్సుకు ఉండేలా చూడాలని ఆర్టీసీ, వైద్యారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బోర్డులపై అత్యవసర ఫోన్ నెంబర్ విధిగా ఉండాలని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలు ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వస్తాయో గుర్తించి అక్కడి సిబ్బంది పోలీసుల సమన్వయంతో పనిచేయాలన్నారు. రవాణా శాఖ అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ కండిషన్లో లేని వాహనాలపై తగుచర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరఫున ప్రమాదాల నివారణకు ఒక నోడల్ అధికారిని నియమిస్తామన్నారు.ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కండిషన్ లో లేని వాహనాలను గుర్తించాలన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్ల నెట్వర్క్ హాస్పిటల్ సిబ్బంది, అంబులెన్స్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని, ఏవైనా ప్రమాదాలు జరిగితే గోల్డెన్ అవర్ లో ప్రాణాలు కాపాడగలమని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ సమన్వయంతో అవసరమైన చోట మరమ్మతులు చేస్తే ప్రమాదాల నివారించవచ్చన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,రోడ్లు భవనాల శాఖ ఈఈ జి సాంబశివరావు, డిఈఈ మనోహర్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్.ఎం భూపతిరెడ్డి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం,జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ కారుడి కుటుంబానికి పరామర్శ



**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలం లో తెలంగాణ ఉద్యమ సమయం లో కీలక పాత్ర పోషించిన ఉద్యమ పోరాట జేఏసీ లీడర్ మంకు శ్రీనివాస్ రెడ్డి హార్ట్ స్ట్రోక్ తో మరణించడం బాధాకరమని నియోజకవర్గ జేఏసి చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రోజున బాధితుడి స్వగ్రామం నవాబుపేటకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి శ్రీనివాస్ రెడ్డి అకాల మరణానికి గల కారణాలను వారు అడిగి తెలుసుకున్నారు. నాటి తెలంగాణ సాధన పోరాటం లో శ్రీనివాస్ రెడ్డి పాత్ర మరువలేనిదని, భవిష్యత్ తరాలకు ఆదర్శమని కొనియాడారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపి, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు వీరన్న యాదవ్, పత్తెం రమేష్, అనిల్ గౌడ్, నాయకులు అనుమాండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను దండించిన ఉపాధ్యాయుడు పై విచారణ



**మానకొండూర్ ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేగురుపల్లి ప్రభుత్వ పాఠశాల ఎస్సీ కాలనీలో చదువుతున్న విద్యార్థులను క్రమశిక్షణ పేరుతో పిల్లలను చితకబాదిన ఉపాధ్యాయుడు అనే సంఘటనపై ప్రభాత వార్త పత్రికల్లో వచ్చిన కథనానికి డీఈవో స్పందించి సోమవారం మండల విద్యాధికారి మధుసూదనాచారి పాఠశాలలో విచారణ చేపట్టా రు. వేగురుపల్లి ప్రభుత్వ పాఠశాల ఎస్సీ కాలనీలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న జగన్ రెడ్డి పాఠశాలకు ఇష్టం వచ్చినప్పుడు వస్తాడని, అంతేకాకుండా మద్యం సేవించి పాఠశాలకు వస్తున్నాడని దీంతో పిల్లలపై క్రమశిక్షణ పేరుతో పాఠశాలలోని ఐదుగురు విద్యార్థులను ఇష్టం వచ్చినట్లుగా కొడుతున్నాడని, అలాగే శనివారం పాఠశాలకు ఉదయాన్నే వచ్చి బయటికి వెళ్లి మధ్యాహ్నం తర్వాత మద్యం సేవించి పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయుడు విద్యార్థులను అందరినీ కొట్టాడని, ఇందులో భాగంగా ఒక చిన్నారి బాబును కొట్టడమే కాకుండా కాలు తో తన్నాడని, మరో పాప పై విచక్షణ రహితంగా దండించడంతో పాప వీపుపై ముఖ భాగం కమిలిపోయాయని ఇలాంటి టీచర్ మాకు వద్దు అంటూ పిల్లల తల్లిదండ్రులు అగ్రహంతో ఆరోపించారు. ఉపాధ్యాయుడు జగన్ రెడ్డిని చూస్తేనే పిల్లలు భయపడుతున్నారని తెలిపారు. పదిమంది విద్యార్థులను ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం, వ్యక్తిగత ప్రవర్తన సరిగా లేనందునే తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలకు పంపించుకుంటున్నామని గ్రామస్తులు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం ప్రభుత్వం మరుగుదొడ్లు, టాయిలెట్ రూమ్స్ ను నిర్మాణం చేపడితే అవి నేనే చేపించాను అంటూ ఉపాధ్యాయుడు పిల్లలను బాత్రూంలోకి వెళ్ళనివ్వకుండా డోర్ లాక్ వేస్తున్నారని దీంతో పిల్లలు పాఠశాల నుండి బయటికి వెళ్ళవలసి పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పిల్లలు ఆరు బయటకు వెళ్లే సమయంలో ప్రమాదాలు జరిగితే బాధ్యత అని ఆరోపించారు. గతంలో కూడా ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు వచ్చి పిల్లలపై అగ్రహానికి గురై దండించిన సంఘటన కూడా ఉన్నాయని విద్యాధికారి ఎదుట తల్లిదండ్రులు తెలిపారు. పిల్లలపై దండించిన ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలని, గ్రామంలో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు జగన్ రెడ్డి పై అధికారులు చర్యలు తీసుకోకుంటే మా పిల్లలను బడికి పంపించమంటూ అధికారికి తల్లిదండ్రులు చెప్పారు. జరిగిన సంఘటనపై ఎంఈఓ మధుసూదనాచారి పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడగా ఐదుగురు విద్యార్థులను జగన్ రెడ్డి సారు మమ్మల్ని ఇష్టం వచ్చినట్లు కొడుతున్నాడని, ఒక విద్యార్థిని కాలుతో తన్నడంతో బెంచిపైన పడడంతో అతనికి గాయం అయిందని పిల్లలు ఎంఈఓ కు చెప్పారు. విచారణ అనంతరం నివేదికను జిల్లా విద్యాధికారికి అందజేస్తామని మండల విద్యాధికారి మధుసూదనాచారి తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎంఈఓ కోరారు. విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయునిపై పిల్ల తల్లిదండ్రులు కాలనీ ప్రజలు ఎంఈఓ మధుసూదనాచారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేపట్టారు.

## పురుమల్ల శ్రీనివాస్‌కు కాంగ్రెస్ షోకాజ్ నోటీసు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పురుమల్ల శ్రీనివాస్ కు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు,కాంగ్రెస్ క్రమశిక్షణా చర్య కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.కరీంనగర్ నియోజకవర్గం నుంచి గతంలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన పురుమల్ల శ్రీనివాస్ కు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు,కాంగ్రెస్ పార్టీ డిసిప్లినరీ యాక్షన్ కమిటీ(డిఎసి) చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి తెలిపారు.నోటీస్ లో ఉన్న వివరాల మేరకు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని వివరించారు..పిసిసి అధ్యక్షుడు, బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడితో పాటు ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు,పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి పార్టీ కార్యకర్తల నుండి క్రమశిక్షణా చర్య కమిటీకి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు..18 డిసెంబర్ 2024న కరీంనగర్ డీసీసీ కార్యాలయ ఆవరణలో డీసీసీ అధ్యక్షుడికి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే మీటింగ్ నిర్వహించి పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, డీసీసీ అధ్యక్షుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వివరించారు. షోకాజ్ నోటీసులు అందిన వారం రోజుల్లోపు శ్రీనివాస్ స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం చర్యలు తీసుకోనున్నట్లు చిన్నారెడ్డి ఆ నోటీసుల్లో తెలియజేశారు..ఈ షోకాజ్ నోటీస్ పై వివరణ కోరేందుకు పురుమల్ల శ్రీనివాస్ ను ఫోన్ లో సంప్రదించగా,తనకైతే ఇంకా ఎటువంటి నోటీస్ లు అందలేదని సమాధానం ఇచ్చాడు.

## రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది



**చిగురుమామిడి, ప్రభాత వార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా పదిహేను వేలు ఇస్తామని వాగ్దానం చేసి, అధికారంలోకి రాగానే మాటమార్చి పన్నెండు వేలు మాత్రమే ఇస్తామని రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని, దీనికి నిరసనగా చిగురుమామిడి మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యలయం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య అధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి సోమవారం రోజున ధర్నా చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తారా రాణి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో అమలు కాని హామీలు ఇచ్చి రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఇబ్బంది పెడుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం ఏటా పది వేలు రెండు దపాలుగా ఇచ్చి రైతులకు అండగా నిలబడిం దన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతు సంక్షేమ పథకాలలో కోతలు పెడుతుందన్నారు. ఎన్నికల ముందు వడ్లకు ఐదు వందల రూపాయలు బోనస్ ప్రకటించి, ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అంటుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పదిహేను వేల రూపాయలు పెట్టుబడి సహాయం ఇవ్వాలని, లేకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చ రించారు.ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మ న్ జంగ వెంకటరమణరెడ్డి,మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,బీసి సెల్ నాయకులు అనుమండ్ల సత్యనారాయణ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సర్వర్ పాషా, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కానుగంటి భూంరెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్,మాజీ ఎంపీటీసి మిట్టపల్లి మల్లేషం, చిగురుమామిడి గ్రామశాఖ అధ్యక్షులు అకవరం మఠం శివప్ర సాద్, బుర్ర తిరుపతి, కొమ్ము కొంరయ్య, పిల్లి వేణు, నాయకులు మహాకాళి కొమరయ్య, శర బంద రెడ్డి, నరేందర్ రెడ్డి, గీట్ల తిరుపతిరెడ్డి, కొత్త కైలాసం,పెనుకుల తిరుపతి, పీచు నరేందర్ రెడ్డి, రమేష్, మైలారపు చంద్రయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించండి

**అన్ని హాస్టళ్లను తనిఖీ చేయండి**

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**

**ఎంపీడీవోలు,తహసీల్దార్లు**

**ప్రజావాణికి తప్పనిసరిగా రావాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి అనంతరం వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులు, ధరణి, భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తులపై కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హాస్టళ్లను తనిఖీ చేసి సౌకర్యాలు పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలకు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ఈ నెల 30 వ తేదీలోగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. భూ సేకరణకు సంబంధించిన కేసులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరాలు అందించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ లబ్ధిదారుల గుర్తింపునకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయడంపై అధికారులను అభినందించారు. ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే పూర్తి చేయాలన్నారు. యాప్ లో వివరాలను తప్పుగా నమోదు చేసినట్లు తేలితే సర్వే చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అంచనా వ్యయం, పెండింగ్ బిల్లుల వివరాల వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉ న్నఈజీఎస్, ఆర్అండ్ బీ, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూట్యూబ్, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ కుమార్‌కు సన్మానం



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కరీంనగర్ లోని పీఎం కన్వెన్షన్ హాల్లో ఆదివారం రోజున జరిగిన కార్యక్రమం లో బాబా అసోసియేషన్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో షేక్ బాబా, తిప్పర్తి ప్రభు, గద్దె ఉదయ్ కుమార్ గార్లు కలిసి తెలంగాణ షార్ట్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన లోకిని కుమార్ కు ఉత్తమ కెమెరామెన్, ఉత్తమ ఎడిటర్, ఉత్తమ డైరెక్టర్ అవార్డు ఇస్తూ శాలువాతో సన్మానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా లోకిని కుమార్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి ఆటో నడుపుతూ షార్ట్ ఫిలిం లోని నటుడిగా నటిస్తూ, లఘు చిత్రాలలో అవకాశాలు రాకపోతే సొంతంగా కెమెరా కంప్యూటర్లు కొనుక్కొని ఏ శిక్షణ లేకుండా స్వంతంగా నేర్చుకున్నాను అని తనవంతుగా 100 నుండి 200 మంది వరకు కళాకారులందరికి అవకాశాలు ఇస్తూ తన నిర్మాతల దగ్గర, తోటి కళాకారుల పట్ల గౌరవంగా ఉంటూ కష్టపడుతున్నానని తెలిపారు. బాబా అసోసియేషన్ లోని షేక్ బాబా, తిప్పర్తి ప్రభు, గద్దె ఉదయ్ కుమార్ గార్లకు ఈ అవార్డు ఇచ్చినందుకు చాలా గర్వకారణంగా ఉందని, వారికి హృదయపూర్వక శుభాభివందనాలు, కృతజ్ఞతలు తెలుపుతూ కుమార్ హర్షం వ్యక్తం చేశారు

# కేటీఆర్‌వి అసత్య ఆరోపణలు

**- రేవంత్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుంది**

**- రూపాయి నిధులుతేని బండి సంజయ్**

**- సుడా ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నాం**

**- సుడా చైర్మన్ నరేందర్ రెడి**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై,రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు అసత్య ప్రచారాలు కేటీఆర్ చేస్తున్నాడని,ఇక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఊరుకోరని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయ నమాట్లాడారు..రైతులకు ఒకేసారి ఇరవైఒక్క వేల కోట్లు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం అయిదు వందలు బోనస్ తో పాటు రెండు పంటలకు కలిపి ఒకేసారి రైతు భరోసా ఇస్తుంటే ఓర్వలేక కెటిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు.ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి గంగాధర మండలం వచ్చి నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని వారికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసులో ఏ వన్ ముద్దాయిగా ఉండి విచారణకు సహకరించకుండా పారిపోయాడని చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందన్నారు. రూపాయి నిధులు తేని ఎంపి బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసాపై ,భరోసా లేదనడం సిగ్గు చేటని అసలు ప్రజలకు బండి సంజయ్ పై ఎటువంటి భరోసా లేకుండా అయ్యిందని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు కొనసాగుతున్నాయన్నారు. మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుటకు రెండు వందల ముప్పై నాలుగు కోట్లు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొట్టుక పోయిన మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంల నష్టపరిహారం కాంట్రాక్టర్ చెల్లించే విధంగా నివేదిక ప్రభుత్వానికి వెళ్లిందని త్వరలో కాంట్రాక్టర్ నుండి రికవరీ జరుగుతుందన్నారు. వేలం వేసి వదిలేసిన అంగారక టౌన్ షిప్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నాం,సుడా నిధులతో అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ప్రెస్ మీట్ లో శ్రవణ్ నాయక్, భూమాగౌడ్,నాయకుడు ఆర్ష మల్లేశం, కాశెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్,గంట శ్రీనివాస్,ఆకుల నర్సయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్, జక్కుల మల్లేశం,కొట్టె ప్రభాకర్, వాడే వెంకట్ రెడ్డి, మేరాజ్, అశ్రఫ్,శేహెన్షా,పెద్దిగారి తిరుపతి, సుదర్శన్, ఎల్లారెడ్డి,హనీఫ్, మహమ్మద్ భారీ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర చారి**



**మానకొండూర్, ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మానకొండూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం, చెంజర్ల, దేవంపల్లి, గట్టుదుద్దనపల్లి, ఈదుల గట్టపెల్లి, జగ్గయ్యపల్లి, కెల్లెడు, కొండపలకల, లలితాపూర్, లక్ష్మీపూర్, మద్దికుంట, ముంజంపల్లి, మానకొండూర్, నిజాయితీ గూడెం, పచ్చునూర్, రంగపేట, వెల్ది గ్రామాలలోని లబ్ధిదారులకు 74 మందికి రు. 17 లక్షల 71 వేయి రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన చెక్కులను మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, కాంగ్రెస్ నేతలతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవీంద్ర చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ జాబితా విడుదల

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగ ర్ జిల్లాలో మొత్తం 10 లక్షల 82 వేల 751 మంది ఓటర్ల వివరాలతో తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిధిలో గల నాలుగు నియోజక వర్గాలు ఉన్నాయి. అందులో 26కరీంనగర్, 27చొప్పదండి (SC), 30మానకొం డూర్(SC),31 హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లో జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజల వివరాలతో తుది ఓటర్ జాబితా విడుదల చేశామన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో మొత్తం 3,68,166 మంది ఓటర్లు,చొప్పదండి నియోజకవర్గంలో 2,35,849 మంది,మానకొండూర్ నియోజకవర్గంలో 2,26,385 మంది,హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2,52,351 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 5,30,337 మంది పురుషులు, 5,52,353 మంది స్త్రీలు, 61 మంది ఇతరులు ఓటర్లుగా ఉన్నారన్నారు. అదేవిధంగా మరో 584 పురుషులు, 30 మహిళలు సర్వీస్ ఓటర్లుగా ఉన్నారని తెలిపారు..

## మర్రిపల్లి గూడెంలో కుళ్లిపోయిన మహిళ మృతదేహం లభ్యం

### -- సిఐ హరికృష్ణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామంలో సోమవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన వెలుగు చూసింది. పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించారు. మహిళ, ఆమె





మరణానికి కారణాన్ని గుర్తించే పనిలో ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామ శివారులోని ఎలిమి ఐలయ్యకు చెందిన పొలంలో మహిళ మృతదేహం లభ్యమైంది. గ్రామ కార్యదర్శి మారుపాక ఆహారత్ పోలీసులకు సమాచారం అందించగా ఫిర్యాదు చేశారు. సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బృందం సంఘటనా స్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించింది. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఎముకలు, పుర్రె, వెంట్రుకలు, బట్టలు మాత్రమే మిగిలి ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు ఆ దుస్తులను లేత పసుపు రంగు చీర, ఆకుపచ్చ జాకెట్, నీలిరంగు లాంగాగా అభివర్ణించారు. కాజీపేట ఏసిపి తిరుమల్ కూడా సంఘటనా స్థలాన్ని సందర్శించి అవసరమైన సూచనలు అందించారు. పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. మహిళ, ఆమె మరణానికి గల కారణాలను గుర్తించే పనిలో ఉన్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## వేములవాడలో బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటు పై హర్షం

### -- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

వేములవాడ డివిజన్ కి కేంద్ర బిందువైన వేములవాడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహ చౌరస్తా అభివృద్ధిలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు అంబేద్కర్ విగ్రహ డెవలప్‌మెంట్ జేఏసీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ డెవలప్‌మెంట్ జేఏసీ సభ్యులు మాట్లాడుతూ.... గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని నవభారత నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బహుజన ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అభివృద్ధి జరగడం చాలా సంతోషకరమని, వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా పునర్నిర్మాణం, 9 ఫీట్ల కాంస్య విగ్రహ ఏర్పాటు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు చేయడం వలన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ సూచన మేరకు అంబేద్కర్ విగ్రహ డెవలప్‌మెంట్ కమిటీ నిర్మాణం ఈ వారంలో ఉంటుందని వారు తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో అంబేద్కర్ అభిమాన, ప్రజాసంఘాల నాయకులు సహకరించి మహనీయుని స్ఫూర్తిని తర్వాత తరాలకు అందించే విధంగా అంబేద్కర్ చౌరస్తా, విగ్రహ అభివృద్ధిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూల కిషోర్, గుండ థామస్, బత్తుల కమలాకర్, ఆవునూరి ప్రభాకర్, బొడ్డు రాములు, గుడిసె మనోజ్ కుమార్, సంటి మహేష్, పిట్టల సతీష్, నీరేటి ప్రసాద్, తాళ్లపల్లి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబరాలు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతుగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో



నాయకులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ రైతు సంక్షేమాన్ని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. ఏడాదికి రైతుకు 12 వేల రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. ఇల్లు లేని ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, పేదల ప్రభుత్వం, పేదల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, మార్కెట్ కమిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కనికరపు రాకేష్ డైరెక్టర్లు సాబీర్, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, పులి రాంబాబు, తోట రాజు, కొక్కుల బాలు, ముప్పిడి శ్రీధర్, నాగుల విష్ణు, కొలకాని రాజు, పల్లెపు రాజేందర్, దండుగుల తిరుపతి, దుర్శతి అరుణ్ తేజ చారి, అక్కనపల్లి నరేష్, తిరుపతి, లింగంపల్లి కిరణ్, షాహిద్, ఇన్నారం సాగర్, తంగేళ్ల గణేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### -- సిఐ తిరుమల్ గౌడ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఏబివిపి ఆధ్వర్యంలో ఖేలో భారత్ - 2025 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు



మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయని అన్నారు. విద్యార్థులందరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలన్నారు. నేటి విద్యార్థులు స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలని అన్నారు. జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ.... జనవరి 12న వివేకానంద జయంతి, జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా ఖేలో భారత్ - 2025 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాల్లో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొస్కుల అజయ్, నగర ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్, కో కన్వీనర్ జస్వంత్, స్పోర్ట్స్ కన్వీనర్ హరీష్, కో కన్వీనర్ బిట్టు, కార్యకర్తలు అనురాగ్, విజయ్, రాంచరణ్, సంజయ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో బోయినిపల్లి మోడల్ స్కూల్ సందర్శించి పిల్లలందరికి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ముఖ్యంగా బాలికలందరిని పరీక్షించి రక్తహీనత, విటమిన్ లోపం గల పిల్లలను పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. పిల్లలందరినీ సమావేశపరిచి పరిశుభ్రత, స్కూల్ ఏజ్ పిల్లలలో వచ్చే శారీరక, మానసిక మార్పుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శశి కుమార్, హేమలత, ఏఎన్ఎం ఉషా దేవి, మోడల్ స్కూల్ ఏఎన్ఎం తిరుమల, మోడల్ స్కూల్ టీచర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం నాయకులు



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. పద్మశాలి సమాజ సేవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను శాలువాతో సన్మానం చేసి పద్మశాలి సంఘం యొక్క ప్రహరీ గోడ యొక్క పనుల గురించి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిల్ల మల్లేశం, ఉపాధ్యక్షులు భీమనాథుని రమేష్, గౌరవ అధ్యక్షులు దూస రాజేశం, ప్రధాన కార్యదర్శి మ్యాన కరుణాకర్, క్యాషియర్ వాసాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### -- పంజాల రేవంత్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా 2023 - 24 విద్యా సంవత్సరం ముగియకముందే 2025 - 26 విద్యా సంవత్సరం అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆల్ఫోర్స్ జీనియస్ హైస్కూల్ పాఠశాల మీద చర్యలు తీసుకొని పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ కి సోమవారం బీసీ అజాది స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ ఫిర్యాదు చేశారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా హోల్డింగ్స్, ఫ్లెక్స్ పెట్టిన బోర్డ్స్ వెంటనే తొలిగించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, అభిషేక్, అజయ్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# మరింత విస్తృతంగా డ్రోన్ సేవల అమలుకు చర్యలు

**- బంధంపల్లిలోని విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్‌ను సందర్శించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో వ్యవసాయ రంగంలో డ్రోన్ సేవలు మరింత విస్తృతంగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని బంధంపల్లిలోని విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు మరింత లాభం, లబ్ధి చేకూరుతుందని, వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నాట్లు వేసిన తరువాత డ్రోన్ ద్వారా పురుగుల మందు, గడ్డి మందు స్ప్రే చేయడం, ఎరువుల వినియోగం జరపవచ్చని తెలిపారు. బంధంపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ 2024 జనవరిలో ప్రారంభించి, సంవత్సర కాలంలో పెద్దపల్లి జిల్లాలో 22 డ్రోన్స్ విక్రయించడం జరిగిందని, ఈ డ్రోన్స్‌కు సర్వీస్ సెంటర్‌ను కూడా ఇక్కడ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రస్తుతం విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ సెంటర్ వద్ద 5 డ్రోన్లు అద్దె పద్ధతిలో అందించేందుకు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ ద్వారా 2 బ్యాచ్లలో శిక్షణ అందించడం జరిగిందని, వీరికి త్వరలో సర్టిఫికేషన్ కూడా అందిస్తామని అన్నారు. రానున్న రోజులలో డ్రోన్ సౌలభ్యం మరింత



విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ద్వారా సబ్సిడీలను వినియోగిస్తూ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించి మరింత విస్తృతంగా వ్యవసాయ యాంత్రీకరణ చర్యలు చేపడుతామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# రామగుండం టౌన్ ప్లానింగ్ ఎసిపిని వెంటనే సస్పెండ్ చేయాలి

**- ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య**
**- దిష్టిబొమ్మ దహనంను అడ్డుకున్న వన్‌టౌన్ పోలీసులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఎసిపిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు నిలుస్తున్నారని ఆరోపిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేసేందుకు సోమవారం యత్నించగా, గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధి కాశిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అక్ర మంగా నిర్మించిన హోటల్ శ్రీమయి లగ్జరీ వెనకాల నూతన భవనాన్ని తొలగించాలని నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీకి ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులలో చలనం లేదని అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ అనుమతులు మంజూరు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ ప్రాంతంలో ఉన్నోళ్లకు ఒక చట్టం... లేనోళ్లకు ఒక చట్టం లాగా కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించడాన్ని తప్పుబట్టారు. కాశిపల్లిలోలో అక్రమంగా నిర్మాణం జరుగుతున్న భవనంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మానస్ కుమార్, నగర కార్యదర్శి ఆశాల నవీన్, నాయకులు రానవేణి సుధీర్, వినయ్, పోతరాజు నాగరాజు, నాగరాజు, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 3ని సందర్శించిన డైరెక్టర్ పిపి అండ్ పా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఓసిపి 3 ప్రాజెక్ట్ సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్), ప్లానింగ్ అండ్ పా జి.వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ముందుగా ఓసిపి 3 కృషి భవన్ క్యాంటిన్‌లో మొదటి షిఫ్ట్ ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. క్యాంటిన్ పరిసరాలను పరివీలించి, ఉద్యోగులతో మాట్లాడి క్యాంటీన్ నిర్వహణపై ఆరా తీశారు. తిను బండారాల నాణ్యతలో రాజీ లేకుండా నాణ్యమైన టిఫిన్‌ను ఉద్యోగులకు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఓసిపి 3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను, బొగ్గు ఉత్పత్తి, రవాణాను పరిశీలించారు. వార్షిక లక్ష్యాలు సాధించడానికి మరో మూడు నెలల సమయం మాత్రమే ఉన్నందున నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సూచించారు. డైరెక్టర్ వెంట ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం అండ్ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, మేనేజర్ ఓసిపి 3 భారత్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, గని రక్షణ అధికారి పాపయ్య, గని సంక్షేమాధికారి రాజు, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు తదితరులున్నారు.

## ఆఖరి మజిలీ యాత్రకు చేయూత

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్14వ డివిజన్ చైతన్యపురి కాలనీకి చెందిన గృహిణని తప్పట్ల కమల (45) ఆదివారం సాయంత్ర మృతి చెందగా, మృతురాలి దినసరి కూలీ పనులు చేసుకుంటేదని, ఆకస్మికంగా ఆమె మరణించగా, కమల అంతిమ యాత్రకు సహాయం కోసం స్థానికులు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్‌ను సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన అంతిమయాత్రకు కావాల్సిన పాడే సామగ్రి పంపించి చేయూత అందించారు. కమల దీన స్థితిని తెలియజేయగానే సహాయం అందించినందుకు మడిపల్లి మల్లేష్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయం ముందు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు సిగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవో నెంబర్ 22ను అమలు చేసి జీతాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టి, అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ మాట్లాడారు. సింగరేణిలో దాదాపు 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతంలో తమ జీవితాలను గడుపుతున్నారని, వారికి కనీస వేతనాల పెంపుదల కోసం రాష్ట్ర ప్రభుత్వ జీవో 22ను అమలు చేయాలని, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని 2022 సంవత్సరంలో యాజమాన్యం, కార్మిక సంఘాలతో ఒప్పందం చేసుకున్నారని, ఇప్పటి వరకు యాజమాన్యం దానిని అమలు చేయడం లేదని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎఐటియుసి ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. యాజమాన్యంతో జరిగిన పలు సమావేశాల్లో ఒప్పందాలు అమలు చేయాలని ఎఐటియుసి కోరడం జరిగిందని, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. తక్షణహే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు అబ్దుల్ ఘని, రామాంజనేయులు, శ్రీనివాస్, నర్సయ్య, విజయ, మహేశ్వరీ, వనిత తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## సుల్తానాబాద్ వాసికి డాక్టరేట్ పట్టా

**సన్మానించిన బిజెపి నాయకులు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వచ్చిన పల్లె క్రాంతిరాజు కు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్ అధ్వర్యంలో శాతవాహన విశ్వ విద్యాలయం ఫార్మసీ కళాశాల సహాయ ఆచార్యులు గా పనిచేస్తున్న పల్లె క్రాంతిరాజు కు హైదరాబాద్ లోని జెఎన్టీయూ ఆచార్యులు కృష్ణ మోహన్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ మొమోర్డికా చారన్షియా ఆన్ ఫార్మకొ కైనెటిక్స్ అండ్ ఫార్మాకో డైనమిక్స్ ఆఫ్ ఓరల్ హైపో గ్లైసిమిక్ డ్రగ్స్ ఇన్ డయాబెటిక్ ర్యాట్స్ అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించిన సందర్భముగా బిజెపి నాయకులు సన్మానించారు. ఈ పరిశోధన మధుమేహ వ్యాధిగ్రస్తుల చికిత్సలో ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు కూకట్ల నాగరాజు, కుమార్, సతీష్, నాగరాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతులను నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకోవడంలేదని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు అన్నారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధును మాజీ సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా స్థాపించి రైతుబంధు కింద ఏడాదికి 10 వేలు రూపాయలు అందజేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతుబంధు కింద ఏడాదికి 15 వేలు ఇస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక 12 వేలు ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. రైతుల పక్షాన నిరంతరం పోరాడుతామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల్లో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేసి ఇవ్వాలని అన్నారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయబడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో సింగరేణి హెల్త్ క్యాంప్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామమైన జనగామలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో సాదారణ జబ్బులు, మధుమేహం, బిపి లక్షణాలు, దుష్ప్రభావాలు, నివారణ చర్యల గురించి పలు సూచనలు, సలహాలు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ, డాక్టర్ దుర్గం రవి 103 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జనగామ కవిత ఉన్నారు.

## భివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

*చొప్పదండి ప్రభాతవార్త చొప్పదండి*

పట్టణంలో పలు అభివృద్ధి పనులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ మేరకు పురపాలక సంఘం చైర్ పర్సన్ గుర్రం నీరజ మున్సిపల్ కమిషనర్ నాగరాజు. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలలో చెప్పండి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవాలను చేశారు ఈ సందర్భంగా మూడవ వార్డులో సిసిరో డు డ్రైనేజీ నిర్మాణము 5 లక్షల నిధులతో 9వ వార్డులో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణము 5 లక్షల నిధులతో 11 వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణము 5 లక్షల నిధులు నిధులతో అభివృద్ధి పనులకు శిలాఫలకాలను వేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మున్సిపల్ వైస్



చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్ మహేశుని సంధ్య కొత్తూరు మహేష్ మున్సిపల్ ఏఈ ఎస్ రాజేశం మేనేజర్ డి ప్రశాంత్ కుమార్ నాయకులు గుర్రం భూమిరెడ్డి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నిజానపురం చందు మహేశ్వరిమల్లేశం పెరుమండ్ల గంగయ్య గౌడ్ దండే కృష్ణ నలుమాచు రామకృష్ణ వల్లాల కృష్ణారి పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండేటి స్వరూప పాల్గొన్నారు




## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఫ్లెక్సీచొప్పదండి

*ప్రభాతవార్త చొప్పదండి*



పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సంవత్సరకాలం పూర్తి అయి చొప్పదండికి వస్తున్న సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఏర్పాటు చేసిన ఎనిమిది ఫీట్ల ఎత్తు50 ఫీట్ల పొడవుతో ఉన్న ఫ్లెక్సీ పార్టీ కార్యకర్తలను ఆకర్షించింది ఇంత పెద్ద ఫ్లెక్సీ ఇంతవరకు ఎవరు పెట్టలేదని వచ్చిన వాళ్ళందరూ దానిని వీక్షించారు మొత్తానికైతే ఆయన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

## బాక్సింగ్ లో వెండి పత్నక సాధించిన గురుకుల విద్యార్థి

*మల్యాల, ప్రభాతవార్త*

సీఎం కప్ పోటీలలో భాగంగా మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి బాక్సింగ్ లో వెండి పతకం సాధించినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఈ మేరకు బాక్సింగ్ లో ప్రతిభ చాటి నపాఠశాల చెందిన 9వ తరగతి విద్యార్థి కే తేజస్విని నీ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్



లతా తో పాటు అధికారులు ప్రశంసించారు, కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల పి ఈ టి మధులిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగన్వాడి టీచర్ పై ప్రజావాణిలో ఫిర్యాదు

*చొప్పదండి ప్రభాతవార్త*

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ టీచర్ పై ప్రజావాణిలో మాజీ వార్డు సభ్యులు మేకల రమ్య ఫిర్యాదు చేశారు ఈ మేరకు అంగన్వాడి ఉపాధ్యాయుని స్వరూపగర్భిణీ స్త్రీలకు అందవలసిన పాలు కోడిగుడ్లు పౌష్టికాహారం అందించడం లేదని ఫిర్యాదులో ఆరోపించారు అర్హులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని తెలిపారు దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు కోరారు

# ప్రజావాణిలో 87 దరఖాస్తులు

### రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 87 వినతులు స్వీకరించడం జరిగిందని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మన మహోత్సవం 2025 కార్యక్రమానికి గాను జిల్లా వనమోత్సవ సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాగల వర్షాకాలంలో శాఖల వారీగా ప్రభుత్వం నిర్దేశిత ప్రణాళికలు ఇచ్చిందని 202526 సం గాను 59 లక్షలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని దీనిలో ముఖ్యంగా డిఆర్డిఏ 29 లక్షలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ 15 లక్షల50 వేలు ,వ్యవసాయ శాఖకు నాలుగు లక్షలు ,ఇరిగేషన్ శాఖకు 2,50,000 మొత్తం 22 శాఖలకు గాను 59 లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని శాఖల వారీగా వారి లక్ష్యాలను సాధించడానికి చర్యలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇచ్చిన లక్షణాల ప్రకారం మొక్కలు నాటుట కొరకు శాఖల వారీగా ప్రాంతాలను స్థలాలను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. గతంలో నాటిన మొక్కలు సంరక్షించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది తప్ప హెల్మెట్ ,సీటు బెల్టును పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని



కలెక్టర్ కోరారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 9వ తారీఖున నిర్వహించే మోటార్ సైకిల్ ర్యాలీని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సోమవారం నుండి కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులందరూ తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు తమ వాహనంలో ప్రయాణించినప్పుడు తప్పక సీటు బెల్టు వినియోగించాలని అలాగే వాహనంలో వెనుక కూర్చున్న వారు కూడా సీటు బెల్టు ధరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,డిఎఫ్ సతీష్ కుమార్, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డి డబ్ల్యు ఓ నరసింహారావు, జిల్లా యస్ సి అభివృద్ధి అధికారి బిఎస్ లత. సిపిఓ ఎల్ కిషన్, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి ,డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, పశుసంవర్ధక అధికారి డి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ ,జిల్లా పౌరసరఫరాల అధికారి డి రాజేశ్వర్ ,డిపిఓ నారాయణరెడ్డి, పి ఆర్ ఈ ఈ కే మాధవి, డి డి ఐ ఈ ఓ భాను నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*చొప్పదండి ప్రభాతవార్త*



ప్రముఖ పుస్తకరచయిత సినీ పాటల రచయిత తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ ఓంకార్ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు తాళ్లపల్లి కనకయ్య తండ్రి తాళ్లపల్లి రాజమల్లు మృతి చెందడంతో చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు పెద్ద కుమారుడు తాళ్లపెల్లి భూమయ్యను మరి సోదరులను ఓదార్చి ప్రగాఢ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేడు రైతుకు మద్దతుగా చేపట్టే నిరసనకు భారీగా తరలిరావాలి

### బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

రైతన్నకు మద్దతుగా నేడు యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించే నిరసన ర్యాలీ, రోడ్డుపై ధర్నా కార్యక్రమానికి మండలంలోని రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కింద రూ. 15 వేలను రైతులకు అందజేస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, నేడు మాటమార్చి కేవలం రూ.12 వేల ఇవ్వడంలో సవాలక్ష షరతులను పెట్టి జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపుతున్నదని మండిపడ్డారు. రైతుభరోసాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు పట్ల రైతులు తీవ్ర ఆసంతృప్తితో ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఉద్యానవన రైతులు, ఉద్యోగులకు రైతు భరోసాను ఇవ్వడం పట్ల స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీ పరిస్థితేంటని ప్రశ్నించారు. ఎవరిని మోసం చేసేందుకు ఇన్ని హామీలిచ్చారో చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టేక్కేందుకు మాత్రమే రైతుభరోసా నిర్ణయం తీసుకుందన్నారు. రైతు భరోసాపై స్పష్టమైన హామీనివ్వకుండా కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటామని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మిట్ట వెంకటయ్య, పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, ఆరే శ్రీదర్ గౌడ్, కాంటేకర్ పవన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## చందుర్తిలో బీఆర్ఎస్ నాయకులు నిరసన

చందుర్తి జనవరి 6 ప్రభాతవార్త:



రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి మోసం చేస్తుందని, ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు, సోమవారం చందుర్తి మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా అమలు చేయాలన్నారు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులను ప్రోత్సహించడం కోసం గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి కొనియాడిందని, అదే స్ఫూర్తిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కిసాన్ యోజన పేరుతో రైతులకు సాయం అందించగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు సాయాన్ని అటకెక్కించిందన్నారు. రైతులను కాంగ్రెస్ నాయకులు తమ చుట్టూ తిప్పుకోవడానికి సెల్ఫ్ డిక్లరేషన్ అడుగుతున్నారని, టీఆర్ఎస్ హయాంలో ఎలాంటి డిక్లరేషన్లు లేకుండానే రైతులకు నేరుగా ఖాతాలో నిధులు జమ చేశారని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఎకరాకు 15 వేల ఇవ్వాలని లేనట్లయితే రైతుల పక్షాన పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పని శ్రీనివాస్,జలగం కిషన్ రావు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్, వేములవాడల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

కొనరావుపేట, ప్రభాతవార్త.

రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో 85లక్షల 9వేల విలువ గల 85 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను 15లక్షల 01వెయ్యి రూపాయల విలువల గల 50 సిఎంఆర్ఎఫ్ చెక్కులనుప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద పదేళ్ల నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో రెండు దఫాలు అధికారంలో కొనసాగిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒంటెద్దు పోకడలతో పాలన కొనసాగించి రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసిందని అన్నారు. బిఆర్ఎస్ పాలనపై ప్రజలు విరక్తి చెంది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి పట్టం గట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థను ప్రణాళికబద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతూ గాడిలో పెడుతుందని, అంతేగాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేశామని తెలిపారు. అంతేగాకుండా రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పదేళ్లల్లో బిఆర్ఎస్ చేసిందేమీ లేదని, కేవలం సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంటే అది జీర్ణించుకోలేక ప్రభుత్వంపై బురదజల్లే యత్నం చేస్తున్నారని అన్నారు. రైతులను రాజుగా చేసే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. రైతులను రాజుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా 21వేల కోట్ల రూపాయల వరకు రైతులకు సంబంధించి 2లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించామని అన్నారు. వేములవాడ నియోజక వర్గ పరిధిలో ఇప్పటిసుమారు 11 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఎల్ఓసి



అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రభుత్వం కేవలం రూ.10వేల రైతు బంధు ఇచ్చిందని, అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏడాదికి ఎకరానికి రూ.12వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సహాయం చెల్లించాలని నిర్ణయం తీసుకున్నామని, ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికి ప్రతి ఎకరానికి రైతు భరోసా చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టరు మందాల లింబయ్య, జిల్లా నాయకులు గొట్టె రుక్మిణి, చందనగిరి గోపాల్, చేపూరి గంగాధర్, లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

# రేణుక ఎల్లమ్మ నిత్యాన్నదాన సత్ర క్యాలెండర్ ఆవిష్కరణ

- ట్రస్ట్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు, హీరో తల్వార్ సుమన్ గౌడ్

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడలో నెలకొల్పిన అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరీ రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర 2025 క్యాలెండర్ను ట్రస్ట్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు హీరో తల్వార్ సుమన్ గౌడ్ హైదరాబాద్ కూకట్పల్లిలో సోమ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో గౌడ నిత్యాన్నదాన సత్రం నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి రోజూ వచ్చే గౌడ భక్తులకు నిత్య అన్నదానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత శ్రీ రాజరాజేశ్వర రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ నిత్యాన్నదాన సత్ర క్యాలెండర్ ఆవిష్కరణ హర్షణీయమని అన్నారు. ట్రస్ట్కు సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్ల ఏడుకొండలు, జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు వేముల నరసింహ రావు గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లారి సత్యనారాయణ గౌడ్, ప్రచార కమిటీ అధ్యక్షులు బొమ్మగంటి రామకృష్ణ గౌడ్, ఎల్ఐసి ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ ఆఫీసర్ మూర్ల కామేష్ గౌడ్, గౌడ సేన జాతీయ నాయకులు వేములవాడ గౌడ సత్రం సభ్యులు రామకృష్ణ గౌడ్, మల్లేశం గౌడ్, విక్రాంత్, రాజు గౌడ్, కరుణాకర్ గౌడ్ తదితరులున్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# వేములవాడ వార్త

## రూరల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రైతులతో కలిసి టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏటా రైతు బందు 10 వేలు ఇస్తే ప్రజా ప్రభుత్వం లో 12 వెలు ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయం చేసుకోసుకోనే రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో గత ప్రభుత్వము దోపిడీ చేసిందని, గత ప్రభుత్వం హయంలో రైతులు కోనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాసే వారన్నారు. రైతు భరోసా పెంపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్,యూత్ ప్రెసిడెంట్ రోమాల ప్రవీణ్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నేదూరి రమేష్,ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సాయినేని కర్ణాకర్,బండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి హై స్కూల్ ఆవరణలో డి టి ఎఫ్ ఆధ్వర్యంలో వెలువడిన నూతన సంవత్సర క్యాలెండర్ను రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పభుత్వం పెండింగులో ఉన్న నాలుగు డి ఎ లను ప్రకటించాలని అలాగే పెండింగ్ లో వున్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ ఎం చక్రపాణి మాట్లాడుతూ స్కావెంజర్ అమౌంట్ ను వెంటనే పాఠశాల అకౌంట్ కు జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమం లో వేములవాడ అర్బన్ మరియు రూరల్ మండల శాఖల అధ్యక్షులు పర్శరాములు, దశరథం, నాయకులు మల్లేశం ,కమలాకర్ రెడ్డి, లచ్చిరెడ్డి, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## చందుర్తిలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు

చందుర్తి జనవరి 6 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుంచి చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తుండడం పట్ల టీపీసీసీ ఆదేశాల మేరకు చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రైతు భరోసా, వ్యవసాయ భూమి లేని వారికి ఇందిరా ఆత్మీయ పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు, ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు,ఈ కార్యక్రమంలో నాయకులు గోట్టె ప్రభాకర్,బొజ్జ మల్లేశం,పులి సత్యం గౌడ్,దూది శ్రీనివాస్ రెడ్డి,మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, శ్రీనివాస్, లండే తిరుపతి పాల్గొన్నారు,

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**గోదావరిఖని ఏసీపి మడత రమేష్**

రామగిరి ప్రభాతవార్త:



విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జూలపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి మడత రమేష్ మాట్లాడుతూ చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మధ్యతరగతి వారే చదువుతారని తల్లిదండ్రులను వేధించకుండా పాఠశాలకు, కళాశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. యువత నేడు పెడదారిన పడుతుందని గంజాయి మద్యం ధూమపానానికి అలవాటు అవుతున్నారని అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు వారి తల్లిదండ్రులు ఇస్తే తండ్రి యొక్క లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసి ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో తల్లిదండ్రులకు ఖర్చుతో కూడిన పని అని అన్నారు. చాలామంది విద్యార్థులు కళాశాలలకు రాకుండా బయట తిరక్కుండా చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారని అటువంటి విద్యార్థులను గుర్తించి వారికి సరైన సమాధానం చెప్పడం జరుగుతుందని తెలిపారు. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు రైతులు మరియు దినసరి కూలీలు చేసుకుంటూ మిమ్ములను చదివించడం జరుగుతాయని గుర్తు చేశారు. వారిని వేధించి ద్విచక్ర వాహనాలు ఇప్పించాలని కోరడం సరికాదని వారు కైకిలి కూలి చేసి మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తున్నారని,ఇప్పటికైనా విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలకు మరియు మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు, జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లేపల్లి శంకర్ గౌడ్, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏ ఎస్ ఐ లు రహీం ఖలీల్ ఖాన్, మరియు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవత్వం చూపిన స్నేహితులు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి మధు ఇటీవల స్వర్గస్తులైనారు.వారిది నిరుపేద కుటుంబం కాగా వారి భార్య తిరుప చెవిటి,మూగ అయినప్పటికీ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గొల్లపల్లిమధు మిత్రులు ఎంపటి శశి కుమార్ ఆధ్వర్యంలో ఓసీపీ టు ,రిలే ఎ కార్మికులు , పన్నూరు గ్రామ కుమ్మరి కుల సంఘం మరియు వారి కుల బంధువుల సహకారంతో 40,000 రూపాయలను జమ చేసి సోమవారం నాడు తిరుప కు అందజేయడం జరిగింది.మా మిత్రుడు గొల్లపల్లి మధు భౌతికంగా దూరం అయిన మానసికంగా ఎపుడు మా మదిలో ఉంటాడు అని మిత్రుడి కుటుంబానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒర్రె సదయ్య, మర్రి సంతోష్, భాస్కరరావు, రవిశంకర్, సదానందం ,బర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్‌తో ఇసుక తరలిస్తున్న లారీలను పట్టుకున్న అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



నిబంధనలను అతిక్రమించి ఓవర్ లోడ్‌తో ఇసుక తరలిస్తున్న లారీలను ముత్తారం రెవెన్యూ అధికారులు సోమవారం పట్టు కున్నారు. జయశంకర్ భూపా లపల్లి జిల్లా మల్హర్ రావు మండలం తాడిచర్ల బ్లాక్ 1, బ్లాక్ 2 ఇసుక రీచ్‌ల నుంచి 6 లారీలు నిబంధనలను ఉల్లంఘించి అధిక లోడుతో ఇసుకను తరలిస్తుండగా ముత్తారం తహశీల్దార్ పి.సుమన్ ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. పట్టుకున్న లారీలను మంథని మండలంలోని ఎగ్లాస్‌పూర్ కాంటకు తరలించి తూకం వేయించారు. అధిక లోడుతో ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి, నిబంధనలను ఉల్లంఘించినందుకు లారీలను ముత్తారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తహశీల్దార్ వెంట నాయబ్ తహశీల్దార్ ఎండి.షఫీ, గిర్దావర్ శ్రీధర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## చందుర్తిలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు

చందుర్తి జనవరి 6 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుంచి చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తుండడం పట్ల టీపీసీసీ ఆదేశాల మేరకు చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రైతు భరోసా, వ్యవసాయ భూమి లేని వారికి ఇందిరా ఆత్మీయ పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు, ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు,ఈ కార్యక్రమంలో నాయకులు గోట్టె ప్రభాకర్,బొజ్జ మల్లేశం,పులి సత్యం గౌడ్,దూది శ్రీనివాస్ రెడ్డి,మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, శ్రీనివాస్, లండే తిరుపతి తదితరులు పాల్గొన్నారు,

## బిఆర్ఎస్ పార్టీ నేతల నిరసన

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోయినిపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావంగా నిరసన కార్యక్రమం చేపట్టి రాష్ట్రం అప్పులపాలు అయిందని, అబద్ధాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ జెడ్పిటిసి కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస రెడ్డి, సిద్ధం రమేష్, ముద్దం రవి, పెంతల బాల్ రెడ్డి, కోటి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఏజీపీకి సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) గా బాధ్యతలు స్వీకరించిన వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన బార్ అసోసియేషన్ న్యాయవాది బొడ్డు ప్రశాంత్ కుమార్ ను అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, ప్రతాప సంతోష్, పెంట రాజ్ కుమార్, నక్క దివాకర్, కటకం జనార్ధన్, గోగికరి శ్రీనివాస్, రాజారి రమేష్, గొంటి శంకర్, గుజ్జ మనోహర్, నాగుల సంపత్, బొజ్జ మహేందర్, గంగరాజు, అభిలాష్, నవీన్, మహేష్, మహిళా న్యాయవాదులు, సుజాత, అన్నపూర్ణ, పద్మ, సరిత పాల్గొన్నారు.

మంథని వార్త

## బీసీ ఉద్యమకారునికి మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు

మంథనిరూరల్ ప్రభాతవార్త :



బీసీ ఉద్యమకారుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు, పంతకాని శ్రీనివాస్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధా కృష్ణ తెలిపారు. ఆదివారం రాత్రి హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ ఎనిమిదవ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల సమక్షంలో జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ పంత కాని శ్రీనివాస్ కు మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేశారు. బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ పంతకాని శ్రీనివాస్ బీసీ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని కృషిని గుర్తించి మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలేజాతీయ అవార్డు గ్రహీత పంత కాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేసి బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బి ఎస్ ఏ ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతం, స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ తాటిపల్లి ఈశ్వర్, ప్రతినిధులు మట్ట ప్రభాత్ కుమార్, బాలయోగి, షాజి, తాటి కంటి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం

రామగిరి ప్రభాతవార్త:

ఈ నెల10న శ్రీ ఆదివార స్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో కె. కాంతరెడ్డి తెలిపారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి క్షేత్రంలో ఈనెల 10న ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనార్థం భక్తులు చేసుకునేందుకు ఆలయ కార్యనిర్వాహణాధికారి కాంత రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివరహా క్షేత్రంలోని కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఉత్తర ద్వారం నుండి భక్తులు ప్రవేశించి సప్త ద్వారాల గుండా స్వామివారిని అమ్మవార్లను దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని కోర్కెలు కోరుకొని శుభప్రదం పొందగలరని ఆలయ కార్యనిర్వ అధికారి కొసన కాంతరెడ్డి కోరారు.

## రైతన్నను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నను మోసం చేసిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ కొనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద ఎకరానికి 15వేలు రూపాయలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు 12వేలు మాత్రమే ఇస్తామని రైతులను మోసం చేశారని ఆరోపించారు. రైతన్నను మోసం చేస్తున్న కాంగ్రెస ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపిపి చంద్రయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మండల శ్రీనివాస్, సింగల్ విండో వైస్ చైర్మన్ మహేష్, ప్రతాప్ రెడ్డి, రమణా రెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, గొట్టె లక్ష్మణ్, యాస రాజం, ముదారి శ్రీనివాస్, శివతేజ రావు, శ్రీనివాస్, సుమన్

# జర్నలిస్టు ముకేష్ చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించిన మావోయిస్టు పార్టీ..

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:</u>
చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్య గిరిజన ప్రాంతాలలో ప్రజలకు, ప్రభుత్వానికి, పోలీస్ అధికార యంత్రాంగానికి, మావోయిస్టు ఉద్యమకారులకు సందానకర్తగా సంవత్సరాల తరబడి సేవలిందిస్తూ, ఉన్నత అధికారులతో పాటు గిరిజిన గూడల ప్రజల మన్నలను పొందిన ఆ ప్రాంత జర్నలిస్టు ముకేష్ చంద్రకార్‌ను కాంట్రాక్టర్లు కిడ్నాప్ చేసి, హత్య చేయడాన్ని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) సౌత్ సబ్ జోన్ కార్యదర్శి సమత సోమవారం విలేకరులకు పంపిన ఒక సుదీర్ఘ లేఖలో తీవ్రంగా ఖండించారు. మావోయిస్టులు ఎంతో మందిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన సంఘటనలో ప్రభుత్వం, పోలీసుల పక్షాన సందానకర్తగా ఉండి, మావోయిస్టు నేతలను, ఆ పార్టీ బలగాలను మెప్పించి, ఒప్పించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన జర్నలిస్టు ముకేష్ చంద్రకార్ కాంట్రాక్టర్ ముఠాలు కిడ్నాప్ చేసి, హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. మావోయిస్టు పార్టీకి, సోషల మీడియా, ప్రింట్ మీడియా ద్వారా జనవరి 3వ తేదిన సమాచారం అందిందని ఆమె పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో పుట్టి, చదువుకుని, సమాజం కోసం బాధ్యత గల పాత్రికేయునిగా ముకేష్ చంద్రకార్ అనేక ప్రజాసమస్యలను, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలను వెల్లడిస్తూ, తన పాత్రికేయ


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दक्षिण सब जोनल ब्यूरो

वृत्तिని నిర్వర్తించిన వ్యక్తి అని సమత తన లేఖలో పేర్కొన్నారు. దండకారణ్యంలో 120 కోట్ల రోడ్డు నిర్మాణంలో కొట్లాది రూపాయలు పక్కదారి పట్టాయని, నాణ్యత ప్రమాణాలపై సుదీర్ఘ వ్యాసాలు రాసి, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన పాపానికి కాంట్రాక్టర్లు కిడ్నాప్ చేసి హత్య చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి పేరుతో బ్రాహ్మణీయ హిందూత్వ, పాసిస్టు చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు రోడ్లు, వంతెనలు, కల్వర్టులు నిర్మించేందుకు బిజెపి పార్టీ మద్దతుదారులకు కాంట్రాక్టులు ఇస్తుందని, అభివృద్ధి పేరుతో కోట్లు కుంభకోణం చేస్తూ, ప్రజల సొమ్మును స్వాహా చేస్తున్నారని సమత తన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. ఈ హత్యలో ఉన్నతాధికారుల అండదండలతోనే పనులు జరుగుతున్నాయని, ఇది మోది అభివృద్ధి నమోన, ముకేష్ చంద్రాకర్ హత్యలో వీరందరి ప్రమేయం ఉందని సమత తన లేఖలో ఆరోపించారు. ఈ విషాద సంఘటనలో ముకేష్ చంద్రాకర్ కుటుంబసభ్యులు, సన్నిహితులకు, స్నేహితులకు, జర్నలిస్టులకు మావోయిస్టు పార్టీ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తుందని మావోయిస్టు దండకారణ్య నేత సమత తన లేఖలో పేర్కొన్నారు.

# విద్యాలోకానికి.. రాజమౌళి సేవలు హర్షణీయం..

## మాజీ జెడ్పి చైర్‌పర్సన్ విజయ

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:</u>
దేశ భవితవ్యం నాలుగు గోడల మధ్యన ఉపాధ్యాయుడు తీర్చిదిద్దిన సమకాలిన సమాజంలో విద్యతో పాటు ప్రతి విద్యార్థి చక్కటి క్రమశిక్షణ, అంతకు మించిన సామాజిక బాధ్యతతో సమాజంలో సాగిపోవడాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత గల ఉపాధ్యాయుల్లో శెట్టి రాజమౌళి (స్కూల్ అసిస్టెంట్) ఉపాధ్యాయుడు 30 సంవత్సరాల పాటు విద్యాలోకానికి చేసిన సేవలు హర్షణీయమని, వరంగల్ ఆర్‌జెడి సత్యనారాయణరెడ్డి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ ఉపాధ్యాయ సంఘ నాయకులు రవీంద్రచారిలు కొనియాడారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శెట్టి రాజమౌళి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమానికి పలువురు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ ఆర్‌జెడి సత్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పి చైర్‌పర్సన్ విజయ, రవీంద్రచారిలు మాట్లాడుతూ రాజమౌళి చిన్ననాటి నుండి ఒక క్రమశిక్షణ కల్గిన విద్యార్థిగా ఎదిగి, ఉన్నత చదువులు అభ్యసించి, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసి, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎంపికై కమలాపూర్, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలో తమ ఉపాధ్యాయ వృత్తిని సామాజిక బాధ్యతగా స్వీకరించి, తనదైన శైలిలో విద్యార్థి లోకానికి రాజమౌళి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, పొనగంటి రాజన్న, ఉపాధ్యాయుడు అవినాష్‌లు మాట్లాడుతూ రాజమౌళి ఉపాధ్యాయ వృత్తిలో ఆయన అనుసరించిన విధివిధానాలు ఉపాధ్యాయ లోకానికి మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు రాజమౌళిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ మండలాల నుండి ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రజా ప్రతినిధులు, ఆశేశంగా తరలివచ్చారు. అనంతరం ఉపాధ్యాయుడు రాజమౌళిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో భావనరుషి, సదానందం, ఉపాధ్యయ సంఘం నాయకులు యేబూషి శ్రీనివాస్, వట్టేపల్లి ప్రకాష్‌తో పాటు వందలాది మంది ఉపాధ్యాయులు, శ్రేయోలిషులు హాజరుకాగా, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లును ఆకట్టుకున్నాయి.



# ఎల్ఐసి ఏజెంట్ల సంపూర్ణ మద్దతు

## అన్ని వర్గాల వారికి చేదోడు వాదోడుగా ఉంటా

## నిర్మల్ జిల్లాలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>
ఉద్యోగ, నిరుద్యోగ సమస్యల పై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనకు జీవిత భీమా సంస్థ ఏజెంట్లు సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎల్ఐసి ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన నరేందర్ రెడ్డికి ఎల్ఐసి ఉద్యోగులు బ్యాండ్ మేళం తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా ఉంటూ నిరుద్యోగ సమస్య ను నిర్మలించేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు తాను కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల చాలా చోట్ల గ్రంధాలయాల్లో మౌళిక సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు. ఎల్ఐసి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు గాండ్ల నారాయణ మాట్లాడుతూ... గత 34 సంవత్సరాల నుండి ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పడమే కాకుండా చాలా మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తూ ప్రత్యేక్షంగా, పరోక్షంగా 5000 మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశలు కల్పిస్తున్న నరేందర్ రెడ్డి పార్టీలకతంగా స్వచ్ఛందంగా మద్దతిస్తామని వెల్లడించారు. ఎల్ఐసి రంగంలో ఉద్యోగం చేసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు తెలపడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల నారాయణ, నాగుల శ్రీనివాస్, గంగాధర్, వినోద్ కుమార్, రమేష్, జీవన్, భాస్కర్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

**-- డిసిసి అధ్యక్షుడిని కలసిన నరేందర్ రెడ్డి....**

నిర్మల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావుని సోమవారం ఆయన నివాసంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి పూల బోకె ను అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# రోడ్డు భద్రత నియామాలను వాహనదారులు పాటించాలి

## -- హుజురాబాద్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>
రహదారి భద్రతా నియమాలు పాటించాలని వాటి ద్వారా ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని వాహనదారులకు వినూత్నంగా పోలీసులు, విద్యార్థులు గులాబీ పూలు ఇచ్చి వినూత్నంగా నియమాలపై అవగాహన



కల్పించారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో వరంగల్ – కరీంనగర్ ప్రధాన రహదారిపై హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్, కేరళ హైస్కూల్ విద్యార్థులు వినూత్న అవగాహనకు నడుం కట్టారు. ఈ సందర్భంగా వారు రోడ్డుపై వెళ్తున్న వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు ధరించాలని సూచిస్తూ గులాబీ పువ్వులు ఇచ్చారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్, సీట్ బెల్టు మనల్ని రక్షిస్తాయని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ ను వివరించడం హర్షనీయమని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ నిబంధనల ప్రకారంగా వాహనాలను నడపాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్తగా నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని సూచించారు. వాహనాల వెంట ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, మద్యం సేవించడం, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ యాజమాన్యం పి. సతీష్, సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, పలువురు విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు

# డ్రైవర్లు బాధ్యతతో వాహనాలు నడపాలి

## -- ఎంవిఐ కంచి వేణు

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>
ప్రతి డ్రైవర్ వాహనాలను బాధ్యతతో నడిపితే ప్రమాదాలు సగానికి పైగా తగ్గుతాయని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంవిఐ వేణు మాట్లాడుతూ.... ప్రతి డ్రైవర్ తన కుటుంబం గురించి, తన వాహనంలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కుటుంబాల గురించి, వారి భద్రత గురించి ఆలోచించినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలు తెలిసి ఉండాలని, వాటిని పాటించడం వల్ల మన కుటుంబాలు చక్కగా ఉండడంతో పాటు ఎదుటివారి కుటుంబాలు కూడా బాగుంటాయని అన్నారు. ప్రతి వ్యక్తి ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం చేయాలని, కార్లను నడిపే సమయంలో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు. వాటి వల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి ఎక్కువ నష్టం జరగకుండా కాపాడుకోగలుగుతామని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయం జరిగితే ఎవరూ ప్రాణాలను తిరిగి తీసుకొని రాలేరని, అందువల్లనే సక్రమంగా భద్రత నియమాలు పాటిస్తే బాగుంటుందని అన్నారు. ప్రతి డ్రైవర్ తన లైసెన్స్ తో పాటు వాహన ఇన్సూరెన్స్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరికి అవగాహన లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని అన్నారు. చదువుకునే పిల్లలు సైతం భద్రత నియమాలు తెలిసి ఉంటే మంచిదని అన్నారు. నియమాలు పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు శ్రీకాంత్, నాగరాజు, ఆటో డ్రైవర్లు, ఎస్కె ఫయాజ్, గోపాల్, సాంబయ్య, శరత్, రాజేందర్, పవన్, సందాన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ విస్తరణకు కేంద్రం ప్రాధాన్యతనివ్వాలి

### ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త :

భౌగోళికంగా ఉత్తర, దక్షణ ప్రాంతాలను కలుపుతున్న తెలంగాణా రాష్ట్రం రైల్వే కనెక్టివిటీలో మాత్రం పదో స్థానంలో ఉందని, జిల్లాలు, గ్రామాలను కలుపుతూ నెట్ వర్క్ ను మరింత విస్తరించేందుకు కేంద్రం చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం చర్లపల్లి రైల్వే టెర్మినల్త్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన రాజస్థాన్ రాష్ట్రంతో పోలిస్తే ఇక్కడి నెట్ వర్క్ అందులో సగం మాత్రమే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అభివృద్ధి తలసరి ఆదాయంలో తెలంగాణ వేగంగా దూసుకెళ్తుందాని కానీ రైల్వే నెట్ వర్క్ విషయంలో మాత్రం చాలా వెనుకబడి ఉందన్నారు ఈ పరిస్థితి మారాలి. కొత్త రైల్వే లైన్లను ఏర్పాటు చేయాలి. అలాగే ప్రస్తుతమున్న రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవ చూపాల్గి అని కోరారు. అత్యాధునిక హంగులతో కూడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఈడీ పవన్ కుమార్, సీఈ శ్యాం సుందర్, జోనల్ మేనేజర్ అనురాధ పాల్గొన్నారు.



# దేశంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేశంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని, అంతేకాకుండాబీ ఆర్ ఎస్ పార్టీ పదేళ్ళల్లో భర్తీ చేయని ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పంజాబ్ రాష్ట్రంలో 33 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు చేసెందుకు కాల పరిమితి ఐదు సంవత్సరాలున్నా కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరుపేద వర్గాలకు సంక్షేమ పథలకాలను అందించేందుకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలనుదశల వారీగా అమలు చేస్తున్నామన్నారు. రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత విద్యుత్ అమలు చేయగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నదన్నారు. వంట గ్యాస్ మహిళకు ఆర్థిక భారం పడకుండా మూడు నెలల్లో 500లకే అమలు చేసినమన్నారు. ఏక మొత్తంగా రుణ మాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీకె మాత్రమే సాధ్యమైందని యూపీఏ ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేసేందుకు ఏక మొత్తంగా లక్ష రూపాయలు రుణ మాఫీ చేసి0దని కానీ బీజేపీ కనీసం రైతులకు రుణ మాఫీ చేయాలనే ఆలోచన కూడా చేయలేదనీ జీవన్ రెడ్డి విమర్శించారు. రైతులకు ఎంత భూమి ఉన్న పీ ఎం కిసాన్ యోజన కింద కేవలం ఇచ్చేది కేవలం ఆరు వేల మాత్రమేనని అది కూడా మూడు దశల్లో ఇస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీ మొదటి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా ఐదేళ్లు రుణమాఫీ చేసిందని విమర్శించారు. రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేక చేతులు ఎత్తేసిందని చెబుతూ కేసీఆర్ రుణమాఫీ చేయలేక ఎన్నికల ప్రణాళిక లో కూడా రుణమాఫీ అంశాన్ని చేర్చలేదని కానీ కాంగ్రెస్ పార్టీ రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేసెందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చేందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకుని దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకోసం రెండు లక్షల రుణ మాఫీకోసం 21 వేల కోట్లు ఖర్చు చేశామని జీవన్ రెడ్డి చెప్పారు. టీ ఆర్ ఎస్ పెట్టుబడి సాయం రు. 4వేలతో మాత్రమే ప్రారంభించి జి ఓ నంబర్ 241 ప్రకారం సాగు చేసే రైతులకు మాత్రమే అని స్పష్టంగా పేర్కొన్నారని చెబుతూ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కలెక్టర్లకు మోఖిక ఆదేశాలు జారీ చేసి, ప్రభుత్వ జారీ చేసిన ఆదేశాలతో సంబంధం లేకుండా సాగు చేయాని భూములను కూడా రైతు పెట్టుబడి ఇచ్చి ప్రజా ధనం దుర్వినియోగం చేశారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రజా ధనం సద్వినియోగం చేయలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటకు 7500 ఇస్తామని చెప్పింది వాస్తవమేనని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పులు చేసైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు సాగు చేసే భూములపై ఏ విధమైన ఆంక్షలు లేకుండా సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి పంటకు 6వేల చొప్పున రెండు పంటలకు 12వేలు అందిస్తామని తెలిపారు. రైతు కూలీలు మరింత దయనీయ స్థితిలో ఉన్నారు.. రైతు కూలీలకు చేయూత అందించేందుకు నెలకువెయ్యి చొప్పున ఏడాదికి 12వేలు అందిస్తున్నామని జీవన్ రెడ్డి చెప్పారు. పదేళ్ల కాలంలో రైతు కూలీలను ఆదుకోవాలని ఏనాడైనా బీజేపీ కానీ, బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కానీ ఆలోచన చేసిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తీరును హర్శించాల్సి ంది పోయి విమర్శించడం.. బాధాకరమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రైతు భరోసా అమలు చేస్తున్నారని బీజేపీ విమర్శించడంపై జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు చేయకపోతే చేయలేదు అంటారు.. అమలు చేస్తే విమర్శిస్తారు.. అసలు మీరు సంక్షేమ పతాకాలు అమలు చేయాలని కోరుకుంటున్నారా.. చేయవద్దనుకుంటున్నారా అని నిలదీశారు. సన్న రకాలకు మద్దతు ధరకు అదనంగా బోనస్ రు. 500 ఇస్తున్నది కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని పునరుద్ఘాటించారు. సన్న బియ్యం ఇవ్వాలనే కూడా సంకల్పించామని వివరించారు. ఎనిమిదేళ్లుగా మెస్ చార్జీలు పెంచలేదు.. నిరుపేదలకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ మెస్ చార్జీలు పెంచిందన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ కార్డు ఆరోగ్య భద్రత.. జనవరి 26 నుండి రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు. ప్రతి పక్షాలు ప్రభుత్వాన్ని విమర్శలు చేయడమే కాదు.. మంచిని కూడా గ్రహించాలి జీవన్ రెడ్డి హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బండ శంకర్, పుప్పాల అశోక్, దుర్గయ్య, బీరం రాజేష్, గుంటి జగదీశ్వర్, చందా రాధకిషన్, కమటాల శ్రీనివాస్, నల్ల స్వామి రెడ్డి, పరీక్షిత్ రెడ్డి, లైశెట్టి విజయ్, బొల్లి శేఖర్, ధర రమేష్ బాబు, భారీ, గంగం మహేష్, రజినీకాంత్, గంగాధర్ పాల్గొన్నారు.

# రామగుండం ఎత్తిపోతల ప్రాజెక్ట్ ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- రామగుండం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన కలెక్టర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి రామగుండం ఎత్తి పోతల పథకం ప్రారంభిచేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం ముర్మూర్ రగామంలోని రామగుండం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 70 కోట్లతో చేపట్టిన రామగుండం ఎత్తి పోతల పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను రెండు వారాలలోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం ఎత్తిపోతల పథకం పరిధిలో ముర్మూర్ వద్ద ఉన్న పంప్ హౌస్ ద్వారా 12వేల 146 ఎకరాలు, కుక్కల గుడూర్ వద్ద ఉన్న పంప్ హౌస్ ద్వారా 1250 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తయిన వెంటనే మంత్రి



సహాయం తీసుకొని ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. కలెక్టర్ వెంట నీటి పారుదల శాఖ ఈఈ స్వామి, డిఈ శరత్ బాబు, ఏఈఈ కార్తీక్, తహశీల్దార్ రవీందర్ తదితరులున్నారు.

### ఈ నెల 26 నుండి

# రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా..

**- రైతుల ఖాతాల్లోకి జమ..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతు భరోసాపై రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి రైతు భరోసా నిధులు గతంలో మాదిరిగా.. చెట్లు, గుట్టలు, వాగులు, వంకలు, కొండలు, రాళ్లు, రప్పలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు సాగుకు నోచుకుని భూములకు నిధులు పక్కదారి పట్టకుండా రెండు గుంటలు మొదులుకుని, సాగు చేస్తున్న పంట భూములకు ఎలాంటి నిబంధనలు లేకుండా, ఈ నెల భారత గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసాపై రాజ్యాధికారం కల్పిస్తూ, సాగు చేసే భూములకు ఎకరాకు 12వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో, సోమవారం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అందులో ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో 5మండలాల పరిదిలోని గ్రామాలలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కోసం రైతులు ఎక్కడ కూడా దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. వ్యవసాయ శాఖ, రెవెన్యూ ఉన్నతాధికారులు సాగుకు యోగ్యం కానీ (సాగు చేయని) భూములపై ఆయా మండలాలు, గ్రామాల పరిధిలో సమగ్ర సర్వే జరిపి పది రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని ప్రభుత్వం ఆధేశించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన విధానాల మేరకు ఈ నెల 26 నుండి వ్యవసాయం సాగుచేసే భూములకే, ప్రభుత్వం రైతు భరోసా యేడాదికి ఎకరాకు 12000 రూపాయలు అందించనుంది.

**కౌలు రైతుల సంగతేంటి..?**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూములు ఉన్న రైతులకు రైతు భరోసా అందజేస్తుండగా, భూమిలేని నిరుపేదలకు ఎట 12000 రూపాయల ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల, సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. గ్రామాలలో కూలీ పనుల చేసుకునే నిరుపేదలు 20 గుంటలు మొదలుకుని, 5ఎకరాల వరకు ఎకరాన గింత సొమ్ము లేదా, గిన్ని బస్తాల ధాన్యం ఇస్తామని, కౌలుకు చేస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా భూ యజమానులు కౌలు రైతులకు సహకరిస్తారా..? అన్న అనుమానాలు కౌలుకు దున్నుతున్న రైతుల్లో కుప్పలు తెప్పలుగా వ్యక్తం అవుతున్నాయి. ఈ పథకం కోసం కౌలు రైతు పత్రం తీసుకోవాలా..? అసలు భూ యజమానులు కౌలు రైతుకు కౌలుకు ఇచ్చినట్లు ధృవీకరిస్తారా..? అన్న సందేహాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. రైతు భరోసా నిదులన్ని సంవత్సరంలో ఒకసారి ఇస్తారా..? లేదా ఖరీఫ్ సీజన్‌లో ఒకసారి, రబీ సీజన్‌లో మరోసారి గతంలో మాదిరిగా అందజేస్తారా...? అన్న దానిపై రైతులు వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ యజమానులతో సంబంధం లేకుండా, కౌలు రైతులకు నేరుగా ఈ పథకం వర్తింపజేయాలని కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనితో భూములు కౌలుకు ఇచ్చే భూ యజమానులు ఈ ఖరీఫ్ సీజన్‌లో కౌలుకు ఇవ్వడానికి వెనుకకు రెండడుగులు, ముందుకు ఒక అడుగు వేస్తూ, డొలయామనంలో ఊగిసలాడుతున్నారు.

# రాజీ లేకుండా రైతు సంక్షేమానికి కృషి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- రూ.11లక్షలతో నిర్మించిన గోడౌన్ ప్రారంభం**

కొనరావుపేట, ప్రభాతవార్త.



రాజీ లేకుండా రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో రూ. 11 లక్షలతో నిర్మించిన నూతన గోడౌన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగల్ విండో అధికారులు రైతులకు సకాలంలో ఎరువులు అందజేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందజేసిందని, త్వరలోనే రైతు బంధు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య యాదవ్, రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్ భూమిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు రమేష్ రెడ్డి, రంగయ్య, రాజు, గొట్టి మహేశ్వరీ, పద్మ, సెస్ మాజీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి, బాశెట్టి నాగరాజు, భూషణం, వెంకన్న, ప్రభాకర్, నాయకులు గొట్టె రుక్మిణి, రాస రవీందర్ రెడ్డి, గొట్టె రామచంద్రం, మానక సత్యం రైతులున్నారు.